నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 13-3-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 195 | పేజీలు: 4 | వెల: రూ.1/-

జాగ్రత్తగా ఉందాం.. కరోనాను తరిమేద్దాం..

న్యూఢిల్లీ , మార్చి 12: కరోనా వైరస్ వ్యాప్తిపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. కరోనాను అరికట్టేందుకు సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఆయా రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. అందరం జాగ్రత్తగా ఉందాం.. కరోనాను తరిమేద్దామని మోదీ పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రులు ఎవరూ కూడా కొన్ని రోజుల పాటు విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉంటారని మోదీ పేర్కొన్నారు. దేశ ప్రజలు కూడా అనవసరమైన విదేశీ ప్రయాణాలు మానుకోవాలని కోరుతున్నానని ప్రధాని తెలిపారు. కరోనాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చర్యల్లో భాగంగానే పర్యాటక వీసాలు రద్దు చేశామన్నారు. ప్రజలేవరూ గుమిగూడవద్దని, దీంతో వైరస్‌ను అరికట్టొచ్చని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు.

పెరుగుతున్న కరోనా బాధితుల సంఖ్య

మరో ఇద్దరు ఐటీ ఉద్యోగులకు వైరస్
ఒకరు మృతి..69కి చేరిన బాదితుల సంఖ్య

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వైరస్ దూసుకుని వస్తోంది. కరోనా మహమ్మారితో ఒకరు మృతి చెందగా .. బాధితుల సంఖ్య 69కి చేరింది. తాజాగా మరో ఇద్దరు ఐటీ ఉద్యోగులకు వైరస్ సోకినట్టు డెల్, మైండ్ ట్రీ కంపెనీలు ప్రకటించాయి. విదేశాల నుంచి వీరికి కరోనా లక్షణాలు ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపాయి. ఢిల్లీ, రాజస్థాన్, కర్ణాటక,జమ్మూకశ్మీర్, కేరళ, మహారాష్ట్రలో కరోనా అనుమానిత కేసుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. మహారాష్ట్రలో మొత్తం 11 మంది వైరస్ బారిన పడ్డారు.పుణెలో 8 మంది, ముంబైలో ఇద్దరు, నాగపూర్ లో ఒకరికి వైరస్ పాజిటివ్ వచ్చింది. ఢిల్లీ,గోవా, జైపూర్, ఏపీలో ఒక్కొక్కరికి వైరస్ సోకింది. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో శ్రీనగర్ లో విద్యాసంస్థలు, క్రీడామైదానాలు మూతపడ్డాయి. మరోవైపు ఇటలీలో చిక్కుకున్న భారతీయ విద్యార్థులను తీసుకురావడానికి డాక్టర్ల బృందం అక్కడికి వెళ్లింది. కరోనా కట్టడికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్రం ..దేశంలోకి క్రూయిజ్ నౌకల ప్రవేశంపై నిషేదం విధించింది.ఇని స్పష్టం చేసింది. సినిమా హాళ్లు, సమావేశ మందిరాలు, హుక్కా దుకాణాలు, విద్యాసంస్థ భారత్ లోకి ప్రవేశార్హత కల్పించే అన్ని వీసాలనూ తాత్కాలికంగా నిలిపివేస్తూ మరో కీలక నిర్ణయం తీసుకుంది. చైనా, ఇటలీ, ఇరాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ దేశాల నుంచి వచ్చేవారికి 14రోజుల క్వారంటైన్ ను తప్పనిసరి చేసింది.

కువైట్ అప్రమత్తం

ఇదిలావుంటే కరోనా కల్లోలంతో గల్ఫ్ దేశం కువైట్ అప్రమత్తమైంది. దేశంలోకి వైరస్ చొరబడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. నేటి నుంచి రెండు వారాలపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలకు సెలవులు ప్రకటించింది. మార్చి నెల వేతనాలను కార్మికులకు ముందస్తుగా చెల్లించాలని ఆయా కంపెనీలను ఆదేశించింది. భారత్ సహా పలు దేశాల నుంచి విమానాల రాకపోకలపై నిషేధం విధించిన కువైట్.. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతాయి అని తెలిపింది. దీంతో టాయ్ దంపతులను ఐసోలేషన్ గదికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనతో హాలీవుడ్ ఇండస్ట్రీ షాక్ కు గురైంది. మాకు జలుబు, శరీర నొప్పులు ఉన్నట్లు కొంచెం అలసిపోయినట్లు అనిపించిందని హాంక్స్ ట్విట్టర్లో చెప్పారు. విల్సన్‌కు చలి ఉందని ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా నటజంటకు కరోనా

ప్రపంచదేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ ప్రభావం సెలబ్రెటీల మీద పడింది. ఆస్ట్రేలియాలకు చెందిన ప్రముఖ నటుడు టామ్ హ్యాంక్స్, అతని భార్య రీటా విల్సన్‌లకు కరోనా సోకినట్టు వైద్యపరీక్షల్లో బయటపడింది. ఓ సినిమా షూటింగ్‌లో ఉన్న వీరు బుధవారం రక్షపరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షల్లో వారు కరోనా పాజిటివ్ అని తేలింది. దీంతో టాయ్ దంపతులను ఐసోలేషన్ గదికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనతో హాలీవుడ్ ఇండస్ట్రీ షాక్ కు గురైంది. మాకు జలుబు, శరీర నొప్పులు ఉన్నట్లు కొంచెం అలసిపోయినట్లు అనిపించిందని హాంక్స్ ట్విట్టర్లో చెప్పారు. విల్సన్‌కు చలి ఉందని ఆయన అన్నారు.

తెలంగాణలో వైద్యసేవలు విస్తృతం

అసెంబ్లీలో మంత్రి ఈటెల ప్రకటన

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాకముందు మెడికల్ కాలేజీల అనుబంధ ఆసుపత్రుల్లోనే ఐసీయూ సెంటర్లు ఉండేవన్నారు మంత్రి ఈటెల రాజేందర్. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక..పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో జిల్లాల్లో ఐసీయూ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 41 కోట్లతో ఐసీయూ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రులను గొప్పగా నిర్వహించడం తమ బాధ్యతన్నారు. ఆసుపత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని త్వరలో పూర్తి చేస్తామని మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అడగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆర్మూర్ ఆస్పత్రిని 30 పడకల నుంచి 100 పడకలకు పెంచాలని, తగిన సౌకర్యాలు పెంచాలని కోరారు. ఆస్పత్రిలో ఐసియూ తదితర సేవలు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.

తమిళ రాజకీయాలను మార్చేద్దాం

2021 ఎన్నికలే లక్ష్యంగా పోరాడుతాం
50 ఏళ్లలోపు వారికే 65శాతం సీట్లు కేటాయిస్తా
యువత రాజకీయాల్లోకి రావాలి
జయలలిత మరణంతో రాజకీయ అస్థిరత
ఇంతకాలం జయ,కరుణలను చూసి ఓటేశారు
వారిద్దరూ లేకపోవడమే మనకు విజయం
రాజకీయ పార్టీ ప్రకటనపై రజనీకాంత్ కీలక ప్రకటన

చెన్నై,మార్చి12(ఆర్ఎన్ఎ): రాజకీయాల్లో రావడానికి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పు అవసరమని తలైవా రజనీకాంత్ ప్రకటించారు. అదే సమయంలో తాను ముఖ్యమంత్రి పదవి కోసం రాజకీయాల్లోకి రావటం లేదని, కేవలం మార్పుకోసం వస్తున్నానని సూపర్ స్టార్ రజనీకాంత్ స్పష్టం చేశారు. గురువారం రజనీ మక్కల్ మండ్రమ్ రాష్ట్రవ్యాప్త కార్యదర్శులతో హోటల్ లీలాప్యాలెస్‌లో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తన రాజకీయ భవిష్యత్‌పై రజనీ స్పష్టత ఇచ్చారు. 2021లో తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయనుందని చెప్పారు. జయలలిత మరణం తర్వాత రాజకీయ అస్థిరత ఏర్పడిందన్నారు. ఇప్పటి వరకు కరుణానిధి, జయలలితలను చూసే ప్రజలు ఓట్లు వేశారు. వారిద్దరూ ఇప్పుడు లేరు.అ దే మనకు ప్లస్ పాయింటని అన్నారు.

ఇప్పటికైన యువరక్తం రాజకీయాలలోకి రావాలి. ప్రభుత్వం, పార్టీలపై ఒకే వ్యక్తి పెత్తనం సరికాదు. నాకు 3 ప్రణాళికలు ఉన్నాయి. నిజాయితీపరులకే సీఎం స్థానం దక్కాలి అన్నది నా భావన. సీఎం పదవిపై వ్యామోహం ఏ మాత్రం లేదు. నేను పార్టీ అధ్యక్షుడిగానే ఉంటాను. నా పార్టీలో 65 శాతం యువకులకి తప్పక అవకాశం ఉంటుంది. రిటైర్డ్ ఐఏస్, ఐపీఎస్‌లని పార్టీలలోకి ఆహ్వానిస్తాను. అన్నీ పార్టీలలో 50 ఏళ్ళకి పైబడిన వారే ఉన్నారు. యువతకి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు తలైవా. ధన బలం, జన బలం, కుయుక్తులు.. ఎంతకైనా తెగించే వారొకవైపు.. ప్రభుత్వంతో పాటు ఆ కుబేరుడి ఖజానానే చేతుల్లో ఉంచుకున్న వారు మరో వైపు.. వీరి మధ్య నేను నా సినిమా ఇమేజ్‌తో.. కేవలం అభిమానుల బలంతో జయించటం సాధ్యమా అని ప్రశ్నించారు. అయితే. ప్రజల మనస్తత్వంలో మార్పు రావాలి. యువత రాజకీయాల్లోకి రావాలి. నా పార్టీలో 60శాతం సీట్లు 50ఏళ్ల లోపు వయసుగల వారికి కేటాయిస్తా.

ఎన్నికలంటే మామూలు విషయం కాదని ప్రకటించారు. అయితే త్వరలో తాను రాజకీయాల్లోకి రానున్నట్టు ప్రకటించారు. జయలలిత మరణం తర్వాత తమిళనాడు రాజకీయాల్లో అస్థిరత ఏర్పడిందని, అప్పుడే రాజాకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. వ్యవస్థలోనూ ప్రజల మనస్తత్వం మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజాకీయాల్లో ఎక్కువగా 50ఏళ్లు పైబడిన వారే ఉంటున్నారని, తన పార్టీలో మాత్రం 65శాతం యువకులకే అవకాశమిస్తామని చెప్పారు. రాజకీయాల్లోకి యువరక్తం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తమిళనాడు రాష్ట్రానికి తాను ముఖ్యమంత్రి కావాలని ఎప్పుడూ అనుకోలేదన్నారు. బాగా చదుకున్న వ్యక్తికి సిఎం బాధ్యతలు అప్పగిస్తానని చెప్పారు. 15 ఏళ్లుగా నా రాజకీయ ప్రవేశంపై అనేక ఊహాగానాలు వచ్చాయి. ఆ ఊహాగానాలకు స్వస్తి చెప్పాల్సిన సమయం వచ్చిందని తలైవా వ్యాఖ్యనించారు. రాజకీయాల్లోకి వస్తానని రెండేళ్ల క్రితమే చెప్పానని అప్పటి నుంచి తమిళనాడు పరిస్థితులను విశ్లేషించడం మొదలు పెట్టానని తెలిపారు. రాజకీయ నాయకులకు ప్రజలంటే కేవలం ఓట్లే అన్నారు. పరిపాలన సమయానికి తగ్గట్టు సాగట్లేదు. అత్యధిక మంది తన పార్టీలో భాగస్వాములయ్యేలా చూసుకుంటానని చెపుకొచ్చారు. వనరుల దుర్వినియోగం తన పార్టీలో ఉండదన్నారు. తనకు 3ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం, పార్టీలపై ఒకేవ్యక్తి పెత్తనం సరికాదు. ప్రభుత్వ వ్యవహారాల్లో పార్టీ అధ్యక్షుడి ప్రమేయం ఉండకూడదు. పార్టీ అధ్యక్షుడిగా ఉండడంపైనే దృష్టి పెడుతా.. ముఖ్యమంత్రి పీఠంపై కాదు..! త్వరలో తమిళనాడు రాజకీయాలను మార్చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని డీఎంకే, ఏఐడీఎంకేలకు 30శాతం ఓట్లు పార్టీలని చూసి వేస్తే మిగిలిన 70శాతం ఓట్లు కరుణానిధి, జయలలితలను చూసి వేశారు. ఇప్పుడు ఆ ఇద్దరూ లేరు. అదే మన విజయానికి మార్గం. ఇప్పుడు నేను రాజకీయాల్లోకి రావటానికి సిద్ధంగా ఉన్నా. తమిళనాడు రాజకీయాలకు పెట్టిందిపేరు. వివేకానంద, గాంధీల జీవితాలలో పెను మార్పులు ఇక్కడే చోటుచేసు కున్నాయి. 2021లో 1967నాటి చరిత్ర పునరావృతం కావాలి. ఓట్లు చీల్చడానికి నేను రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. తమిళనాడు బాగుకోసం ప్రజలు ఆలోచించాలన్నారు. పార్టీ ప్రారంభించిన తర్వాత ఇవన్నీ మాట్లాడొచ్చు కదా? ఇదేమన్నా స్ట్రాటజీనా అని కొంతమంది అంటున్నారు. అవును.. ఇది నా మనసులోనుంచి పుట్టిన వ్యూహం.. బుద్ధిలోంచి పుట్టినది కాదు. ఎన్నికల సమయానికి పార్టీని సంసిద్ధం చేస్తానని చెప్పారు. గత కొద్ది సంవత్సరాలుగా తన రాజకీయ రంగప్రవేశంపై జరుగుతున్న ప్రచారానికి సంబంధించి వివరణ ఇచ్చారు రజనీకాంత్. రజిని మక్కల్ మండ్రమ్ (ఆర్ఎంఎం) పేరుతో కొన్నాళ్ళుగా సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు తలైవా. నేను రాజకీయాలలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారు. నా అన్వేషణని బట్టి చూస్తే ప్రజల మనస్తత్వం మారాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ఆయిల్ పామ్‌సాగుతో లాభాల పంట

రైతులకు 20వేల సబ్సిడీ కూడా ఇస్తాం
అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): హరితహారంలో భాగంగా ఆయిల్‌పామ్ మొక్కలు నాటితే ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలపై మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...23 జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలత ఉందని నిపుణులు చెప్పారు.

మొత్తలం 2.73 లక్షల ఎకరాలు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించాం. ఎక్కడ ఏపంటలకు అనుకూలం, ఏ పంటలు లాభదాయకం అనేది ప్రజలకు తెలిపే బాధ్యత ప్రభుత్వానిదని, ఏ పంటల వేయాలన్నది రైతుల ఇష్టమని తెలిపారు.కేంద్రం నుంచి రెండు నిపుణుల బృందాలు వచ్చి ఆయిల్‌పామ్‌కు అనుకూలమని తేల్చి చెప్పారని మంత్రి నిరంజన్ తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుచేస్తే ఎకరానికి రూ.20 వేలు సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు.

ఆయిల్‌పామ్ 4 ఏళ్లకు పంట వస్తుంది, అప్పటివరకు అంతర పంటలు వేసుకోవచ్చు. రాష్ట్రంలో 18,100 హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగుకు కేంద్రం అనుమతించింది. దేశంలో 21 మిలియన్ మెట్రిక్ టన్నుల నూనె వాడుతుంటే కేవలం 7 మిలియన్ మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ఉపాధిహామిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

కేంద్రాన్ని కోరుతున్నా పట్టించుకోలేదని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 17,100 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగుకు కేంద్రం అనుమతించింది. దేశంలో 21 మిలియన్ మెట్రిక్ టన్నుల నూనె వాడుతుంటే కేవలం 7 మిలియన్ మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. హరితహారంలో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటితే ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపాధిహామిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ
ముగ్గురు అక్కడిక్కడే మృతి

మహబూబ్‌నగర్,మార్చి12(ఆర్ఎన్ఎ): మరోమారు రోడ్లు నెత్తురోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో కనీసం ఆరుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. జడ్చర్ల మండలం జాతీయ రహదారిపై ఘోర ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. అదుపు తప్పిన ఓ లారీ రోడ్డు పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకువెళ్లింది. ఈ

ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను తక్షణమే సమీప దవాఖానకు తరలించారు. వేగంగా ప్రయాణిస్తున్న లారీ ఇంటి సమీపంలోకి వచ్చేసరికి అదుపుతప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. గురువారం ఉదయం జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది.

స్కూటీని ఢీకొన్న కారు

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని తొలుకట్ట గేట్ వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. స్కూటీపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న ఇద్దరిలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడిని ముషీరాబాద్‌కు చెందిన అబ్దుల్ రజాక్‌గా పోలీసులు గుర్తించారు. అయితే వీరిద్దరూ వికారాబాద్ నుంచి ముషీరాబాద్‌కు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వరంగల్ ప్రమాదంలో ఇద్దరు మృతి

వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగర్ మండలం రాంపూర్ శివారులోని హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద లిక్కర్ లోడ్‌తో వెళుతున్న లారీ.. టిప్పర్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. టిప్పర్‌లో ఉన్న ఇద్దరు మృతి చెందగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మా మద్దతు జ్యోతిరాదిత్యాకే

ఆయన ఏం చెబితే అదే చేస్తాం
కమల్‌నాథ్ వెంట నడిచేది లేదు
రెబల్ ఎమ్మెల్యేల స్పష్టీకరణ

బెంగళూరు,మార్చి12(ఆర్ఎన్ఎ): తమ ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమీ లేదని.. విశ్వాస పరీక్షలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలను కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు తిప్పికొట్టారు. 22 మంది రెబెల్ ఎమ్మెల్యేల్లో 13 మంది కాంగ్రెస్‌ను వీడిపోమని చెప్పారన్న వ్యాఖ్యలను ఖండించారు. తాము జ్యోతిరాదిత్య సింధియా వెంటే ఉంటామని.. ఆయన కోసం ఏమైనా చేస్తామని స్పష్టం చేశారు. తిరుగుబాటు చేయమని తమను ఎవరూ బలవంతం చేయలేదని... ఇది తమకు తాము తీసుకున్న నిర్ణయం అని వెల్లడించారు. తమ మద్దతు ఎల్లప్పుడూ జ్యోతిరాదిత్యకే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు బెంగళూరులో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తుల్సీ సిలావట్, గోవింద్ సింగ్ రాజ్‌పూత్, మహేంద్ర సింగ్ సిసోడియా, ఇమర్తీ దేవి, ప్రభురాం చౌదరి, ప్రద్యుమ్న సింగ్ తోమర్ తదితర నేతలు మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా 18 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన గ్వాలియర్ రాజవంశీకుడు జ్యోతిరాదిత్య సింధియా ఆ పార్టీని వీడి.. బుధవారం బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అదే విధంగా ఆయన అనుయాయులైన 22 మంది ఎమ్మెల్యేల రాజీనామాలతో మధ్యప్రదేశ్‌లోని కమల్‌నాథ్ సర్కారు మైనార్టీలో పడింది. ఈ క్రమంలో మిగిలిన తమ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీకి రాజస్తాన్‌లోని జైపూర్‌కు తరలించగా.. బీజేపీ ముందు జాగ్రత్త చర్యగా తమ ఎమ్మెల్యేలను గురుగ్రామ్‌లోని ఒక హోటల్‌లో ఉంచింది. ఇక తమ రాజీనామాలను ఒక బీజేపీ సీనియర్ నేత ద్వారా మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌కు పంపించిన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు శిబిరంలో కొనసాగుతున్నారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 230 కాగా, ప్రస్తుతం 228 మంది సభ్యులున్నారు(ఇద్దరు చనిపోయారు). వారిలో 22 మంది కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల రాజీనామాలను స్పీకర్ ఆమోదిస్తే.. ఆ సంఖ్య 206కి చేరుతుంది. అప్పుడు మ్యాజిక్ ఫిగర్ 104 అవుతుంది. ఈ నేపథ్యంలో.. 107 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. అయితే అంతా స్పీకర్ నిర్ణయం మీదే ఆధారపడి ఉంది. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ తాజా పరిణామాల గురించి ఇమర్తీ దేవి మాట్లాడుతూ.. ఒకవేళ మహరాజ్ జ్యోతిరాదిత్య నన్ను అడిగినా లేదంటే ఆయన కోసం ఏదైనా చేయాలని భావిస్తే నేను బావిలో దూకడానికి కూడా వెనుకాడను. మహరాజ్ కోసం ఏమైనా చేస్తానని పేర్కొన్నారు. ఇక మరో మాజీ మంత్రి మహేంద్ర సింగ్ సిసోడియా మాట్లాడుతూ...జ్యోతిరాదిత్య సింధియా ఎవరికీ ద్రోహం చేయలేదు. నిజానికి కమల్‌నాథే సింధియాను మోసం చేశారు. పదిహేనేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి రావడానికి సింధియా తీవ్రంగా కృషి చేశారు. ఆయన ఎక్కడ ఉంటే మేమూ అక్కడే ఉంటాం. మేమంతా ఐకమత్యంగా ఉంటాంఅని వీడియోలో చెప్పుకొచ్చారు. మా ఇష్టప్రకారమే రాజీనామా చేశాం. మేము 22 మందిమి ఉన్నాం. ఇందులో ఎవరి బలవంతం లేదని మరో మాజీ మంత్రి ప్రభురాం చౌదరి, ఎమ్మెల్యే రక్షా సిరోనియా స్పష్టం చేశారు.

పల్లెప్రగతిలో మారుతున్న గ్రామాలు

పచ్చదనం, పారిశుద్ధ్యానికి పెద్దపీట
అసెంబ్లీలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి గ్రామాల రూపురేఖలను మారుస్తోందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పల్లెల్లో పచ్చదనం, పారిశుద్యం కోసం తీవ్రంగా కృషి జరుగుతోందన్నారు. దీనిని అంతా అభినందించాలని అన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సీతక్క అడ ఇగిన ప్రశ్నలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమాధానమిస్తూ..పచ్చదనం, పారిశుద్యం ప్రాధాన్యంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. 3 కోట్ల వరకు మొక్కలను పంపిణీ చేశాం. చెత్తను తొలగించడం, రోడ్లు, మురికికాలువలు శుభ్రపరచడం, పిచ్చి మొక్కలు తొలగింపునకు చర్యలు చేపట్టం జరిగింది. వైకుంఠధామం, డంప్ యార్డులు,నర్సరీలు నిర్మించడం జరిగింది. చెత్తను వేరు చేయడానికి చెత్తను తీసుకెళ్లేందుకు, మొక్కలకు నీళ్లు పోసేందుకు గ్రామపంచాయతీకి అవసరమైన ట్రాక్టర్లను కొనుగోలు చేశామన్నారు. ప్రతీ గ్రామపంచాయతీలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం, ప్రతీ నెలా ప్రభుత్వం అన్ని గ్రామపంచాయతీలకు ఎన్ఆర్‌జీఎస్ గ్రాంట్ల నుంచి రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.300 కోట్లను విడుదల చేస్తోంది. తెలంగాణకు హరితహారం కింద 2019-20 సంవత్సరంలో లక్ష 47వేల 261ప్రదేశాలను గుర్తించి 10 కోట్ల 90 లక్షల మొక్కలను నాటి, గృహాలలో మొక్కల పెంప కం కోసం 3 కోట్ల 16 లక్షల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సభ్యులు అభినందించాలని, ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇంతమంచి కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు.

కిడ్నీ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

కిడ్నీ దినోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళసై

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): సనత్‌నగర్ ఈఎస్ఐ వైద్య కళాశాలలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈఎస్ఐ ఆస్పత్రి కళాశాలను చాలా అభివృద్ధి చేశారని గవర్నర్ ప్రశంసించారు. ఒక నెఫ్రాలజిస్ట్ భార్యగా రోగుల బాధలు చూశాను అని తెలిపారు. కిడ్నీ సమస్యపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వైరస్ మన దరిచేరదని గవర్నర్ స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో కిడ్నీ రోగుల కోసం 45 డయాలసిస్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఒక్కో సెంటర్లో 5 నుంచి 10 వరకు బెడ్లు ఉన్నాయి.

రామప్పను వారసత్వ కట్టడంగా గుర్తించాలి

మండలిలో సభ దృష్టికి తెచ్చిన పోచంపల్లి
కృషి చేస్తామన్న మంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ప్రఖ్యాత కాకతీయ వారసత్వ కట్టడం రామప్పని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. రామప్పకు గుర్తింపు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్‌ని మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అభ్యర్థించారు. ఇందుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దేవాలయాలు, వారసత్వ కట్టడాల సంరక్షణకు సిద్ధంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్, తెలంగాణ ఆధ్యాత్మిక అస్తిత్వానికి పునరుజ్జీవం పోస్తున్నారన్నారు. పుణ్యక్షేత్రాలకు పూర్వ వైభవం తెస్తున్నారు. ఇదే వరసలో అతి పురాతన చారిత్రక, పర్యాటక క్షేత్రం రామప్ప ఉండాల్సింది. చెక్కు చెదరని శిల్పకళా వైశిష్ట్యం గల రామప్ప వారసత్వ సంపదగా ప్రపంచ గుర్తింపు కోసం చూస్తున్నదని అన్నారు. అలాగే రామప్ప చెరువు మధ్యలో ఉన్న ఐ ల్యాండ్‌లో ఓ ధ్యాన కేంద్రం ఏర్పాటు చేద్దామని సీఎం కెసిఆర్ మూడేళ్ళ క్రితమే ఓ హామీ ఇచ్చారన్నారు. సిఎం హామీ మేరకు ఐ ల్యాండ్ లో కొన్ని పిల్లర్లు వేసి నిర్మాణం మొదలు పెట్టి పదిలి పెట్టారన్నారు. అసలు అక్కడ ధ్యాన కేంద్రం కట్టే యోచన ఉందా? లేక

శిల్పకళా వేదిక, శిల్పకళాశాల లాంటిదేదైనా పెడితే బాగుంటుందా? అన్న దిశగా ప్రభుత్వం ఆలోచిం చాలని కోరారు. అలాగే రామప్ప పురావస్తు శాఖ పరిధిలోకి తెచ్చారని, పురావస్తుశాఖ కేంద్ర పరిధిలో ఉందని, దీంతో ఆలయ పురావైభవాన్ని కాపాడేందుకే పురావస్తుశాఖ అపసోపాలు పడుతున్నదన్నారు. అద్భుత ఆ శిల్పకళని చూడ

ఇదీ ప్రపంచీకరణ..!

మనదేశంలో వేలకోట్ల రూపాయల అవినీతి కలాపాలు నిర్వహించినవారు శిక్షలను తప్పించుకొని విదేశాలకు పారిపోవడం కొనసాగుతున్న ప్రక్రియ... ఈ 'ప్రక్రియ' పేరు ప్రపంచీకరణ! విజయమాల్యా, నీరవ్ మోడీ వంటివారు పారిపోయినవారిలో కొందరు మాత్రమే! పారిపోవడం, పారిపోయినవారిని మళ్లీ మనదేశానికి తరలించుకుని వచ్చే 'తతంగం' దశాబ్దుల పాటు కొనసాగడం 'ప్రపంచీకరణ'... స్వేచ్ఛావాణిజ్య అంతర్జాతీయ సూత్రం ప్రాతిపదిక!! అవినీతిపరులు 'స్వేచ్ఛ'గా విదేశాలకు పారిపోయి స్థిరపడిపోయి మన ప్రభుత్వంవారిని వెక్కిరిస్తున్న దృశ్యాలు నిరంతరం వికృతంగా ఆవిష్కృతం అవుతుండడం 'ప్రపంచీకరణ'... "సరిహద్దులు చెరిగిపోవడం" అని అంటే ఇదే మరి! వివిధ దేశాలలోని ప్రభుత్వేతర రంగాలలోని వాణిజ్య, పారిశ్రామిక, ద్రవ్యనిధి– బ్యాంకింగ్ – సంస్థలలోని అవినీతిపరులు సరిహద్దులను చెరివేయడం ప్రపంచీకరణ! సార్వభౌమ దేశాల సరిహద్దులు చెరిగిపోయి 'పుడమి' మొత్తం ఒకే వాణిజ్య మండలంగా 'పుడమివల్లె'– గ్లోబల్ విలేజ్‌గా రూపొందడానికి ప్రాతిపదిక అంతర్జాతీయ అవినీతి! ఇదీ ప్రపంచీకరణ... మరీ ప్రధానంగా మన దేశంలో రాజకీయవేత్తలు, ప్రభుత్వ నిర్వాహకులు ప్రతి కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయినిబట్టి 'అద్దుతున్నారు'. అంతర్జాతీయ స్థాయి నగరాలు, అంతర్జాతీయ ప్రమాణాలు, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు, అంతర్జాతీయ స్థాయి ప్రసంగ వేదికలు... ఇలా మన దేశంలోని ప్రసిద్ధులలో అత్యధికులకు ప్రతి విషయంలోని 'అంతర్జాతీయ స్థాయి' గురించి ఆర్భాటించటం అలవాటైపోయింది! భారతీయత, స్వజాతీయ సముత్కర్ష ప్రమాణాలు వీరికి పనికిరావడం లేదు.. వీరి దృష్టిలో 'దేశంలోని వన్నీ నాసిరకం, బయటనుంచి వచ్చేవాటికి మాత్రమే ప్రాధాన్యం..'.

నేటినిజం
శుక్రవారం 13-3-2020

'ప్రపంచీకరణ' వాణిజ్య జీవనశైలి మన సమాజాన్ని అలముకుంటున్న తీరు ఇది. డిమాండ్ అండ్ సప్లైతో ఈ రెండే సర్వస్వం అయిపోవడం ప్రపంచీకరణం..అవసరం, ఆతిథ్యం, మానవత్వం, సౌశీల్యం, సంస్కారం, దేశం, దేశం పట్ల మమకారం వంటివి విద్యాధికులకు తెలియకపోవడం, 'ప్రపంచీకరణ' విద్యార్థులకు తెలియచెప్పకపోవడం 'ప్రపంచీకరణ'... అందువల్ల విద్యావంతులు, మేధావులు వంచకులుగా మారి రాక్షసులుగా మారి అవినీతి కలాపాలు నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు.

మిగిలిన కార్యకలాపాలకు అంతర్జాతీయ స్థాయి లభించినట్టు లేదు.. అవినీతికి మాత్రం మన దేశంలో 'అంతర్జాతీయ గరిమ', 'ప్రపంచ' స్థాయి ఎప్పుడో లభించేసాయి! వేలకోట్ల రూపాయల ప్రజల సొమ్మును దిగమింగి, ప్రభుత్వానికి పన్నులు ఎగవేసిన భారీ పారిశ్రామిక ఘరానా వాణిజ్య జీవులు' మన దేశమాతను 'రొమ్ముగుద్ది' విదేశాలకు పారిపోవడం సాధారణ సూత్రం...కొందరు పారిపోలేకపోవడం, పట్టుబడడం ఈ 'సూత్రాని'కి అపవాదం– ఎక్సెప్షన్ – మాత్రమే! 'ఎస్ బ్యాంక్'ను అవినీతిమయం చేయగలిగిన రాణాకపూర్ అనేవాడు ప్రస్తుతానికి ఈ అపవాదం. ఆయనను ఆదాయం పన్ను శాఖ 'కార్యాచరణ కార్యాలయం'– ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్– ఇడి– వారు నిర్బంధించడం ఈ అపవాదం... విమానం ఎక్కి లండన్‌కు వెళ్లిపోతుండిన అతగాడి కుమార్తె రోశనీ అనే మహిళను ముంబయిలో 'ఇడి' అధికారులు నిరోధించారట! ఇలా ప్రభుత్వేతర ఘరానా సంస్థలు జనాన్ని వంచించడం, 'దివాలాతీస్తున్నట్టు' ప్రకటించడం ఇది మొదటిసారి కాదు! అనేక ఘరానా ఆర్థిక సంస్థలు వాణిజ్య సంస్థలు పారిశ్రామిక 'ముఠా'లు ఈ 'దివాలా' అభినయాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయి. సంస్థల నిర్వాహకులు ప్రజలు– వినియోగదారులు– జమచేసిన మొత్తాలను భారీగా దుర్వినియోగం చేస్తున్నారు. తమ బంధుమిత్ర పరివార 'దళారీ' గణాలకు ఈ నిర్వాహకులు భారీగా వందల వేల కోట్ల ఋణాలు మంజూరు చేసినట్టు సాక్ష్యాధారాలు సృష్టించడం అవినీతి పథకంలోని ప్రధాన అంశం!

రోడ్డు పక్క హోటళ్లల్లో నాణత్య ఏది?

కరోనా లాంటి వ్యాధుల కారణంగా అప్రమత్తం

హెచ్చరిస్తున్న వైద్యులు

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ప్రముఖ హోటళ్లలోనే నాణ్యత సంగతెలా ఉన్నా పరిశుభ్రత పాటించడం లేదు. హోటళ్లల పురుగులు ప్రత్యక్షంకావడం చూస్తుంటే హోటళ్లకు వెళ్లి తినాలంటే భయమేస్తోందని ప్రజలు అంటున్నారు. దీనికితోడు రోడ్ సైడ్ హోటళ్లు, డాబాల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. రుచి, శుచితో సంబంధం లేకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు వాటిని నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుతూ వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. కరోనా లాంటి వ్యాధులు ప్రబలుతున్న వేళ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ తిని అనారోగ్యం పాలవ్వరాదని హెచ్చరిస్తున్నారు. నగరాల్లో వందలాదిగా ఇటీవల హోటళ్లు, డాబాలు వెలిశాయి. నిత్యం వేలాది మంది ఇందులో అల్పాహారం, భోజనం చేస్తుంటారు. వీటిలో ఏ ఒక్క దాంట్లో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. పైపై హంగులకే ప్రాధాన్యతను ఇస్తూ శుభ్రతను మరస్తున్నారు. ముఖ్యంగా మాంసాహార భోజనాల్లో విపరీతమైన కల్తీ జరుగుతోంది. నాశిరకం, చెడిపోయిన పదార్థాలను తీసుకొచ్చి వాటితో వివిధ రకాల మంసాహారాలను తయారు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో మిగిలిన పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు ఉదయం వండుతున్నారు. ఇవేవి తెలియని ప్రజలు వాటిని తిని ఆరోగ్యాలు గుల్ల చేసుకుంటున్నారు. చికెన్, మటన్ బిర్యానీలు చల్లారిన తర్వాత వాటిని వేడి చేసి అమ్ముతున్నారు. ముఖ్యంగా లారీల్లో వివిధ సరుకులను తీసుకెళ్తాంటారు. లారీల డ్రైవర్లు, క్లీనర్లు ఎక్కువగా హోటళ్లు, డాబాల్లో తింటుంటారు. వీరంతా స్థానికులు కాకపోవడంతో ఏది ఇచ్చినా తింటారన్న ఉద్దేశంతో యజమానులు వారికి నాసిరకం భోజనాలను ఇస్తున్నారు. నాణ్యతను పాటించని భోజన శాలలపై తనిఖీలు చేయాల్సిన ఫుడ్‌ఇన్స్‌పెక్టర్లు వాటిపై కన్నెత్తి చూడడం లేదు. గడిచిన దశాబ్ద కాలంలో ఒక్క సారి కూడా ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు తనిఖీ చేసిన దాఖాలాలు లేవంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హోటళ్లు, డాబాలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధిలో ముందున్న తెలంగాణ

కాళేశ్వరంతో దశ మారింది

కెసిఆర్ రైతుబంధు అన్న ఎమ్మెల్యే గండ్ర

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందువరుసలో ఉందని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు గర్వకారణమని, గోదావరి నీటిని వెనక్కుమల్లించి నీళ్లివ్వడం గొప్ప విషయం అని ఎంఎల్ఎ గండ్ర తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభించిన గండ్ర తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణంతో అద్భుత ప్రగతిని సాధిస్తున్నామని అన్నారు. సిఎం కెసిఆర్‌ను రైతు బంధువు, అపర భగీరథుడు అంటూ కొనియాడుతున్నారు. కెసిఆర్ రైతుబంధు అని పేరు మార్చాలని రైతులను కోరుతున్నారు. రైతుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, మార్కెట్ ఇంటర్ వెన్షన్ ఫండ్ వెయ్యి కోట్లు కేటాయించడం గొప్ప విషయమన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇవ్వడమే కాకుండా గ్రామాల్లో జరుగుతున్న పని గురించి కూడా తెలుసుకుంటుంది. గంతలో గ్రామీణ ప్రాంతాలు నీటి గురించి ఇబ్బందులు పడ్డాయి, కాని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత ఎక్కడ కూడా మంచి నీటికి కోదువలేదు. నిరంతర విద్యుత్ సరఫరాయే తెలంగాణ విజయానికి నిదర్శనమన్నారు. గ్రామాల్లో ఉండే సిసి రోడ్లకు రూ. 600 కోట్లు, గ్రామాల అభివృద్ధి కోసం రూ. 14వేల కోట్లు ప్రభుత్వం ఈ బ్జడెట్ లో ప్రవేశ పెట్టిందన్నారు.

వాస్తవికంగా తెలంగాణ బడ్జెట్: అక్బరుద్దీన్

వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన బడ్జెట్ అని, దేశవ్యాప్తంగా మాంద్యం ప్రభావం ఉన్న తెలంగాణ పురోగతి సాధించిందని అక్బరుద్దీన్ ఒవైసి కొనియాడారు. శాసనసభలో బ్జడెట్ పై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడారు. ఆర్టీసీని ఆదుకునేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించినందుకు, మున్సిపాల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రూ. 50వేల కోట్లు కేటాయించినందుకు సిఎం కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పట్టణ ప్రగతి కార్యక్రమంతో పచ్చదనం, పరిశుభ్రత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆసరా పింఛన్ రూ. 2016 ఇవ్వడం చిన్న విషయం కాదని, మైనార్టీలకు బ్జడెట్ లో నిధులు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. షాదీ ముబారక్ పథకం వల్ల లక్ష మందికి పైగా లబ్దిపొందారని అక్బరుద్దీన్ పేర్కొన్నారు.

ఎంపిటిసి, జడ్‌పిటిసి, ఎంపిపిలకు నిధులు

15వ ఆర్థిక సంఘం ద్వారా ఎంపిటిసి, జడ్‌పిటిసి, ఎంపిపిలకు నిధులు, విధులు కేటాయించేలా ఆలోచిస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శాసన సభలో ఎర్రబెల్లి మాట్లాడారు. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, కేంద్రం నుంచి ఎంపిటిసి, జడ్‌పిటిసిలకు నిధులు రావడం లేదని ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న ఎంపిటిసి, జడ్‌పిటిసి గౌరవ వేతనాలను కూడా విడుదల చేశామని ఎర్రబెల్లి వివరించారు.

విద్యార్థులపై దాడి పాశవికం

మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యపై లేదన్న సీతక్క

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో విద్యా విధానం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతోందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. యూనివర్సిటీలలో వీసీల నియామకం జరగడం లేదని, బోధనా సిబ్బంది లేక విద్యార్థులు తమ ఆవేదన తెలపడానికి అసెంబ్లీకి వస్తే వారిపై లాఠీ చార్జ్ చేయడం అన్యాయమని ఆమె ప్రభుత్వ తీరును విమర్శించారు. స్కాలర్‌షిప్‌లు రాక, మౌలిక వసతులు లేక విద్యార్థులు ఎన్నో బాధలు పడుతున్నారని, తమ సమస్యలు పరిష్కరించమని వచ్చిన విద్యార్థుల పై దాడికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ దాడి ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆమె అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు ఓటు వేసిన వారికి ఉంటుందని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం మద్యం మీద పెట్టిన శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్ మీద పెట్టడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

రేవంత్‌కు దక్కని బెయిల్

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): కూకట్‌పల్లి కోర్టులో మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. డ్రోన్ కెమేరా కేసులో రేవంత్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. కేటీఆర్ ఫామ్‌హౌస్‌పై డ్రోన్ వాడకంపై రేవంత్ అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు. బెయిల్ పిటిషన్ కొట్టివేత నేపథ్యంలో మరోసారి పిటిషన్ దాఖలు చేయడానికి రేవంత్ లాయర్లు ప్రయత్నిస్తున్నారు.

మహమ్మారిలా వెంటాడుతున్న కరోనా

హైదరాబాద్, మాంర్చి12:కరోనా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీనితో పెద్దగా ప్రమాదం లేదని..ఎవ్వరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరికలు ప్రపంచ దేశాలకు కనువిప్పు కావాలి. ముఖ్యంగా భారత్‌కు ముప్పు లేదని భావించిన వేళ మనలనుకూడా ఈ కరోనా వైరస్ సవాల్ చేస్తోంది. దేశంలో కరోనా బాధితులు రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. రోజూ వేలాది మందికి సోకుతూ వందలాది మందిని చంపుతూ తన పరిధి పెంచుకుంటున్న కొవిడ్ 19, మహమ్మారిగా పరిణమించడం ఇప్పుడు భయాందోళనలు కలిగిస్తోంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడంతో దీనిపై మరింత అప్రమత్తత అవసరం. ఏకకాలంలో ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రజలకు ముప్పుగా పరిణమించే అంటు రోగాల తీవ్రతను చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. ఇటీవలి కాలంలో చూస్తే 2009లో ఒక్కసారిగా విజృంభించిన స్వైన్ ఫ్లూను మహమ్మారిగా చెప్పవచ్చు. అప్పుడు ఈ వ్యాధి బారిన పడి ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అంతవరకు గుర్తించని కొత్త వైరస్‌లు, ఒకరి నుంచి మరొకరికి సులభంగా సోకేవి మహమ్మారులుగా మారతాయి. కరోనా వైరస్ ఈ కోవలోకే వస్తోంది. దీన్ని నివారించడానికి ఇంకా వ్యాక్సిన్లు కానీ, నయం చేయడానికి సమర్థమైన చికిత్సలు కానీ ఇంకా అందుబాటులోకి రానందున దీని వ్యాప్తిని అరికట్టలేకపోతున్నారు. వైరస్ కట్టడిని చాలా దేశాలు సీరియస్‌గా తీసుకోవట్లే దని, సరైన చర్యలు చేపట్టట్లేదని, ఫలితంగా కేసులు ఎక్కువై పోతున్నాయని పేర్కొంది. చైనా కాకుండా మిగతా దేశాల్లో గత రెండు వారాల్లోనే కేసులు 13రెట్లు పెరిగాయని ప్రకటించింది. ఇది వ్యాధి తీవ్రతను సూచిస్తోంది. వైరస్ సోకిన దేశాలు మూడింతలయ్యాయని సేర్కొంది. ఇరాన్,ఇటలీ దేశాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం కొవిడ్ 114 దేశాలకు పాకిందని, ఇప్పటిదాకా లక్షా 18 వేలమందికి సోకిందని గుర్తించారు. ఈ వ్యాధి బారిన పడ్డవారు 4,291 మంది వరకు చనిపోయారు. ఇంకా వేలాది మంది హాస్పిటళ్లలో ప్రాణాలకోసం పోరాడుతున్నారు.ఇకపోతే ఇప్పటిదాకా నమోదైన కేసుల్లో 0 శాతం బాధితులు కేవలం నాలుగు దేశాల్లోనే ఉన్నారని ఫెబ్రియేసస్ చెప్పారు. ఇదే సందర్భంలో చైనా, కొరియాలు వైరస్÷–ను బాగా కట్టడి చేశాయని కూడా తెలిపింది. 81 దేశాల్లోకొవిడ్ కేసులు లేవని చెప్పారు. 57 దేశాల్లో 10కన్నా తక్కువ కేసులు నమోదయ్యాయన్నారు. అయితే ఈ విషయాన్ని అంత గట్టిగా చెప్పలేమని, రాబోయే రోజుల్లో ఆయా దేశాల్లోనూ కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక వ్యాధి తీవ్రతకు అద్దం పడుతోంది. వైరస్‌ను కట్టడి చేసేందుకు అందరితో కలిసి పనిచేస్తున్నామని కూడా తెలిపింది. ముమ్మందు కేసులు మరింత పెరిగే ప్రమాదముందని ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తోంది. దాంతో పాటే మరణాలు ఎక్కువయ్యే అవకాశముందన్న హెచ్చరికలను ప్రపంచ ఆరోగ్య సంస్థ చేస్తోంది. దాని బారిన పడే దేశాల జాబితా కూడా ఎక్కువయ్యే ముప్పు పొంచి ఉందని చెప్పారు. దీంతో కొవిడ్ ను ప్యాండెమిక్‌గా అంటే మహమ్మారిగా ప్రకటించక తప్పలేదు. అందువల్ల ప్రస్తత పరిణామాలు విశ్లేషించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ కరోనా వైరస్‌ను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించింది. ఇకపై అజాగ్రత్తగా ఉండడానికి లేదన్నారు. ప్యాండెమిక్ అంటే చిన్న విషయం కాదని, చెప్పిన మాటలు వినకపోతే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. అలాగని ప్యాండెమిక్ అనే పదాన్ని దుర్వినియోగం చేసి జనాల్లోలేని పోని భయాలూ సృష్టించవద్దని కూడా హెచ్రించింది. ఏం చేయలేమని చేతులు దులిపేసుకుంటే మరిన్ని కేసులు,మరణాలు పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. కరోనా వైరస్ లాంటి మహమ్మారిని ఇప్పటిదాకా చూడలేదని అన్నారు.

అంతేగాకుండా చర్యలు తీసుకోకుండా ఏ ప్యాండెమిక్ కూడా కంట్రోల్ లోకి వచ్చిన సందర్భాల్లేవన్నారు. ఫస్ట్ కేసు నమోదైనప్పటి నుంచి డబ్ల్యూహెచ్వో అప్రమత్తంగా ఉందని, ప్రతి దేశానికి ఎప్పటికప్పుడూ సూచనలు చేస్తూనే ఉన్నదని కూడా తెలిపారు. ఇకపోతే ఈ వైరస్‌ను సమర్థంగా అరికట్టవచ్చని, నియంత్రించ వచ్చని చాలా దేశాలు నిరూపించాయి. అత్యవసరంగా తీవ్ర చర్యలు చేపట్టాలని ఆయా దేశాల ప్రభుత్వాలను ఆరోగ్య సంస్థ కోరింది. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూనే వినాశనాన్ని తగ్గిస్తూ, మానవ జీవితాలను కాపాడాల్సిన అవసరం ఉంది. కరోనాను డబ్ల్యూహెచ్వో ప్యాండెమిక్‌గా ప్రకటించిన నేపథ్యంలో భారత్ అప్రమత్తం అయ్యింది. అన్ని వీసాలను రద్దు చేసింది. ఇప్పటికే జారీ చేసిన అన్ని రకాల వీసాలను ఏప్రిల్ 15 దాకా రద్దు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం నుంచి ఇది అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఇప్పటిదాకా కొవిడ్ ప్రభావిత దేశాలకు మాత్రమే వీసాలు రద్దు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు అన్ని దేశాలకూ దానిని పొడిగించింది. కాగా, 12రోజుల పాటు అన్నింటినీ బంద్ పెట్టాలని కువైట్ సర్కార్ ఆదేశాలిచ్చింది. ప్రజలు కూడా తమకుతాముగా పరిశుభ్రతను పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాల్సిన అవసరాన్ని కరోనా నిరూపించింది. మనకేం కాదులే అన్న ఏమరుపాటు ఉండరాదు. స్వచ్ఛత, పరిశుభ్ర పరిసరాలు లక్ష్యంగా ప్రజజు ముందుకు రావాలి. వ్యాధి నిరోధక పద్ధతులను పాటించాలి. అప్పుడే ఈ మహమ్మారి నుంచి రక్షించుకోగలం.

ప్లాస్టిక్ నిషేధంపై ఉద్యమం రావాలి

పర్యావరణవేత్తల సూచన

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై నిసేధం అమలు కాకపోవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతోంది. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను జార విడుస్తున్నారు. దీంతో భూమిలో అది చేరి వాతావరణ కాలుష్యాన్నిపెంచుతోంది. కేన్సర్ వ్యాధి వ్యాప్తికి, వాతావరణం కాలుష్యానికి కారణమౌతున్న ప్లాస్టిక్‌పై ప్రభుత్వం నిషేధం విధించింది. అయితే ఉత్పత్తి ప్రాంతాల్లో ఆంక్షలు విధించాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్ వినియోగాన్ని తగ్గించాలని కోరుతున్నా అధికారులు క్షేత్రస్థాయిలో వాటి వినియోగాన్ని నియంత్రించలేక పోతున్నారు. ఇందుకు ఉద్యమతరహా మార్పు అవసరమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల పరిధిలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. దీనికితోడు చెత్త శుద్ధి లోపించడంతో ప్రధాన రహదారుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. పెళ్లిళ్లు, పండుగలు, పార్టీల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లను వినియోగిస్తున్నారు. వినియోగం అనంతరం రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో గుట్టలుగా పడేసి చేతులు దులుపుకుంటున్నారు. వాతావరణాన్ని కలుషితం చేసి మన ప్రాణాలను హరిస్తున్నాయన్న విషయం గుర్తించేకపోతున్నాం. గుట్టలు గుట్టలుగా పడిఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న పశువులు, జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, సీసాలను తరచూ వినియోగిస్తూ కేన్సర్ వ్యాధి సోకే లక్షణాలు అధికంగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు కూడా సోకే అవకాశం అధికశాతం ఉందని సూచిస్తున్నారు. వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో కాలువలు, డ్రెయిన్లు, ఖాళీ ప్రదేశాలు, డంపింగ్‌యార్డుల్లో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోతున్నాయి. డిస్పాజల్ వస్తువుల అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. దీంతో పలువురు వ్యాపారస్తులు టన్నుల కొద్ది నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. పలువురు వ్యాపారులు షాపుల ముందు, ఆరుబయట గుట్టలుగా పేర్చి విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఆఖరకు కాఫీ హోటళ్లలో కూడా ప్లేట్లలో అరటి, ఇతర ఆకులకు బదులుగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. ఆహార పదార్థాలు ప్యాకింగ్‌కు సైతం వీటిని వాడుతున్నారు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ తహశీల్దార్లకు పూర్తి అధికారాలు ఇచ్చారు. అమ్మినా, కొనుగోలు చేసినా, వినియోగించినా, ఎక్కడబడితే అక్కడ వేసినా రూ.ఐదు వేల నుంచి రూ.25 వేల వరకూ జరిమానా విధిస్తారు. విక్రయ షాపులపై దాడులు చేసి వస్తువులను స్వాధీనం చేసుకోవడం, షాపులను సీజ్ చేయడం వారిపై కేసులు నమోదు చేసే అధికారం తహశీల్దార్లకు ఉంది. ముడుపులకు లొంగి చూసీ చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో పేపర్ గ్లాసులు, పేపర్ కవర్లు, ప్లేట్లు దర్శనమిస్తున్నా వివాహాది శుభకార్యాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉంటుంది. దీనిపై మరలా అధికారులు విస్తృత ప్రచారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నా అమలు కావడం లేదు. అధికారుల ఉదాశీనత, వినియోగదారుల అవగాహనలేమితో విచ్చలవిడిగా వినియోగం కొనసాగుతూనే ఉంది. దీంతో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఎక్కడ చూసినా కాలువలు, డ్రెయిన్లు వీటితో నిండిపోతున్నాయి. హరిత ఉద్యమం లాగే ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంగా సాగితే తప్ప నిషేధం అమలు జరగదని అంటున్నారు.

బిజెపి బండిని లాగే సత్తా సంజయ్‌కు ఉందా?

క్షేత్రస్థాయి పోరాటాలతో టిఆర్ఎస్‌ను ఢీకొనగలరా

పార్టీ అధిష్ఠానాన్ని ఇదే ఆకర్శించి ఉంటుందన్న భావన

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం పార్టీలో కొత్త ఉత్సాహం నింపుతోంది. అధికార టిఆర్ఎస్‌ను గట్టిగా ఢీకొని క్షేత్రస్థాయిలో పార్టీని ముందుకు తీసుకుని వెళ్లగలడన్న ధీమా నెలకొంది. అందుకే అధిష్ఠానం ఆయనవైపు అధిష్ఠానం మొగ్గు చూపిందని అంటున్నారు.

సీనియర్ నేత లక్ష్మణ్ స్థానంలో యువనాయకుడు బండి సంజయ్‌ని ఎంపిక చేయడం ద్వారా కొత్త నాయకత్వాన్ని ముందుకు తేవాలని జాతీయ నేతలు భావిస్తున్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణలో బలపడడంపై నాయకత్వం సీరియస్‌గా దృష్టిపెట్టినట్లు కొంతకాలంగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పార్టీ ప్రెసిడెంట్ రేసులో బండి సంజయ్ పేరు బలంగా వినిపించింది. చివరికి ఆయన పేరునే ఖరారు చేశారు. కరీంనగర్ లో బీసీ నేతగా ఎదిగిన సంజయ్ గత ఏడాది పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిచి అందరి దృష్టినీ ఆకర్షించారు. టీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్‌ను సంజయ్ ఓడించడం సంచలనం రేపింది. టీఆర్ఎస్ సర్కారుపై పలు అంశాల్లో ఆయన వ్యూహాత్మకంగా పోరాటం చేస్తున్నారు. ఎంపీగా గెలిచిన ఏడాదిలోపే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం వెనక ఆసన స్వయం శక్తి తప్పమరోటి కాదని కూడా తెలుస్తోంది. విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో ఎదిగిన బండి సంజయ్‌కి ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా లీడర్ గా ఎదిగారు. కొన్నేళ్లుగా సమస్యలపై చురుగ్గా జనంలోకి వెళుతున్నారు. టీఆర్ఎస్ విధానాలపై యాక్టివ్‌గా పోరాడే లీడర్లలో ఆయన ముందున్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులను పోలీసులు తీవ్రంగా వేధించిన సంఘటనను సంజయ్ నే మొదటిసారి వెలుగులోకి తెచ్చారు. బాధితులకు అండగా నిలిచి పోరాడారు. ఇలాంటి పోరాటాలతో యూత్ లో సంజయ్ కు పట్టు పెరిగింది. ఎంపీగా ఆర్టీసీ సమ్మె సమయంలో కార్మికులకు మద్దతుగా నిలిచారు. ఈ పోరాటాలతో పార్టీ నాయకత్వం దృష్టిని ఆకర్షించారు. హిందుత్వ ఎజెండాను అమలు చేయడంలో, టీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కోవడంలో ముందుండటంతో జాతీయ నాయకత్వం సంజయ్ వైపు మొగ్గు చూపింది. ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం, పార్టీ ఆదేశాలను పుకుండా అమలునేతగా, పక్కా హిందూత్వవాదిగా పేరుండటంతో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారనేది కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారింది. రెండోసారి అధ్యక్ష పదవి కోసం కె.లక్ష్మణ్ తీవ్రంగా ప్రయత్నించారు. ఇటు మాజీ మంత్రి డీకే అరు

రాజకీయ ఎత్తుగడల్లో ఎపి రాజకీయాలు

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా టిడిపిని దెబ్బతీస్తున్న వైకాపా

వైకాపాను ఎదిరించాలన్న పట్టుదలతో బాబు

అమరావతి,మార్చి12(ఆర్ఎన్ఎ): వైకాపా ఎత్తుగడల రాజకీయాలతో టిడిపి అతలాకుతలం అవుతోంది. దిక్కుతోచని స్థితిలో నేతలు ఉన్నారు. స్థానిక ఎన్నికల్లో టిడిపిని చెత్తుచేయడమే లక్ష్యంగా వైకాపా వ్యూహాలు పన్నింది. ప్రజల్లో పట్టును మరింత పెంచుకుని స్థానిక ఎన్నికల్లో బలం పెంచుకునేలా వైకాపా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలిపోవటంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లేందుకు టిడిపి ప్రయత్నాలు ప్రారంభించిందని ఎదురుదాడికి దిగుతున్నారు. ప్రశాంతంగా సాగుతున్న స్థానిక ఎన్నికల నామినేషన్ల పక్రియలో అల్లర్లు సృష్టించేందుకు టీడీపీ, జనసేన నేతలు పథకం వేశారన్న ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లడంతో వైకాపా నేతలు ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. అందులో భాగంగా మూడు రోజులుగా రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీచేసే అభ్యర్థుల నామినేషన్ చివరి రోజు బుధవారం వైకాపా పలుచోట్ల దాడులకు తెగబడింది. టీడీపీ, జనసేన నుంచి నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పలుచోట్ల బలవంతంగా నామినేషన్లు లాక్కురావటంపై గొడవ జరిగింది. దిగారు. టిడిపి అభ్యర్థులను బలపరిచే వ్యక్తులు ఎవ్వరూ ముందుకు రాకుండా చేశారు. వాస్తవాన్ని మరుగుపరిచేందుకు టీడీపీ శ్రేణులు నానా హంగామా చేస్తూ గొడవ పడుతున్నట్లు సృష్టించారు. దీన్ని వారి అనుకూలురు పెద్దగా ప్రచారం చెయ్యడం ప్రారంభించారు. వ్యక్తిగత విషయాలపై ఇరువర్గాలు వాగ్వివాదానికి దిగారు. నిజానికి స్థానిక సంస్థల ఎన్నికలపై తెలుగుదేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీచేయకపోవడమే ఉత్తమం అని కొందరు వాదిస్తుంటే.. అందరూ పోటీచేయాల్సిందే అనీ, వైసీపీ అరాచకాలను సమష్టిగా ఎదుర్కొందామనీ, ఇందుకు పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందనీ టీడీపీ అధినేత చంద్రబాబు చెబుతున్నారు. ఈ మేరకు టీడీపీ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడంతో పాటు ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లను కూడా నియమించారు. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో చంద్రబాబు కూర్చుని అందరితో మాట్లాడుతున్నారు. ఉదయాన్నే టెలీకాన్ఫరెన్స్ కూడా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పార్టీ క్యాడర్‌ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని

బాబు ధృడనిశ్చయంతో ఉన్నారు. డబ్బు, మద్యం పంపిణీలకు దూరంగా ఉండాలని చంద్రబాబు గట్టిగా సూచించారు. ఆ రెండూ లేకుండా ఎవరూ ఓటు వెయ్యరని క్షేత్రస్థాయిలో అభిప్రాయంగా ఉంది. పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో చదువుకున్న వారిలో మార్పు వచ్చిందని ఆశగా ఉన్నారు. కాయకష్టం చేసుకునే వారిలో ఇంకా మార్పు రాలేదనీ, నవరత్నాలు వారికి నేరుగా అందుతున్నాయనీ..వైకాపా భావిస్తోంది. ఆ ప్రభావం ఎన్నికలపై ఉంటుందనీ నేతలు విశ్లేషించారు. జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైంది. అది పతాకస్థాయికి తీసుకుని వెళ్లాలని చంద్రబాబు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. మొత్తంగా వైకాపా మరోరకంగా ప్రచారం చేస్తోంది. టిడిపికి అభ్యర్థులే కరువయ్యారన్న ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఇదిలావుంటే ఒకట్రెండు చెదురుమదురు సంఘటనలు మినహా రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పక్రియ సజావుగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్.రమేష్‌కుమార్ చెప్పారు. మార్చి 9వ తేదీన మొదలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పక్రియ బుధవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది.రాత్రి 12 గంటలకు అందిన సమాచారం ప్రకారం 652 జెడ్పీటీసీ స్థానాలకు గాను 4,012.. 9,696 ఎంపీటీసీ స్థానాలకు గాను 33,600 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పక్రియలో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సహా ఇతర పార్టీల నేతలు చేసిన విమర్శలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్.రమేష్‌కుమార్ తిరస్కరించారు.

బయటకు రాని కాంగ్రెస్ సీనియర్ నేతలు

అంటీముట్టనట్లుగా పార్టీ వ్యవహారాలు

స్థానిక ఎన్నికల్లో కానరాని ఉత్సాహం

విజయవాడ,మార్చి12(ఆర్ఎన్ఎ): ఎపిలో కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడిగా మాజీమంత్రి సాకె శైలజానాథ్ నియామకం అయినా కాంగ్రెస్ కార్యకలాపాలు పుంజుకోలేదు. సరికదా కార్యర్తలు ఎక్కడా ఏ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. దీనికితోడు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జాడ ఎక్కడా కనిపించడం లేదు. మరోవైపు మాజీ పిసిసి చీఫ్ రఘువీరారెడ్డి పార్టీ మారుతారన్నప్రచారం ఊపందుకుంది. ఈ దశలో శైలజానాథ్ కానీ, కాంగ్రెస్ అధిష్టానం కానీ కాంగ్రెస్ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇకపోతే కాంగ్రెస్‌లో సీనియర్లుగా ఉన్న పలువురు ఇప్పటికే ముఖం చాటేశారు. విభజన తరవాత కాంగ్రెస్ వ్యవహారాల వైపు వారు కన్నెత్తి కూడా చూడడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస పార్టీ అంతా ఖాళీ అవుతున్నా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కార్యకర్తలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. కడపజిల్లాకు చెందిన తులసిరెడ్డి వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమితులయ్యారు. అడపాదడపా నేతలతో మంతనాలు చేస్తున్నా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో పెద్దగా పాల్గొనడం లేదు. పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ సైతం పార్టీ కార్యక్రమాలలో అనుకొన్నమేర ఉత్సాహంతో పాల్గొనడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పశ్చిమ గోదావరి నుంచి వట్టి వసంత్‌కుమార్,తూర్పులో పళ్లం రాజు వంటి నేతలు కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. సీనియర్లు దూకుడు పెంచాల్సిన అవసరముందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్‌నేత టి.సుబ్బిరామిరెడ్డి లాంటి వారు కూడా అడపదడపా కనిపిస్తున్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. పార్టీలో ఇప్పటికీ కొనసాగుతున్న సీనియర్ నేతలు ఎక్కడా కనిపించడం లేదు. వీరంతా ఎన్నికలు సమీపిస్తే తప్ప బయటకు వస్తారా అన్నది చూడాలి. మొత్తంగా ఎవరు కూడా పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. దీంతో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా కనిపించడం లేదు.

విద్యార్థులపై పాశవిక దాడి చేస్తారా?

సమస్యలను పరిష్కరించకుండా బూట్లతో తన్నిస్తారా

వారి భిక్ష వల్లనే తెలంగాణ వచ్చిందని మరచిపోతున్నారు

పోలీసుల లాఠీఛార్జ్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): తెలంగాణలో సమస్యలను ప్రస్తావించడానికి వచ్చిన విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీ చార్జి చేయడాన్ని బీజేపీ ఎంపి ధర్మపురి అర్వింద్ తీవ్రంగా ఖండించారు.

విద్యార్థులు తమ సమస్యలను ప్రస్తావించేందుకు వినేవారు లేకపోవడంతోనే అసెంబ్లీ ముట్టడికి వచ్చారని అన్నారు. విద్యారంగ సమస్యలపై ఇంతకాలం కెసిఆర్ పట్టించుకోకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే పోలీసులు బూట్లతో తన్ని, లాఠీ ఛార్జ్ చేశారన్న ఆయన.. జంతువుల మీద కూడా అంత కఠినంగా వ్యవహరించరని అన్నారు.

ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. విద్యార్థుల వల్లే ప్రత్యేక తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు టీఆర్ఎస్ పార్టీ నేతలు అనుభవిస్తున్న పదవులంతా వాళ్ల వల్లేనని అన్నారు.

తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా చేసిన విద్యార్థులను.. సీఎం కేసీఆర్ నియంతలాగా వ్యవహరించి పోలీసుల చేత లాఠీ చార్జ్ చేయించారన్నారు. విద్యార్థులను తక్కువ అంచనా వేయొద్దని, పోలీసులు లిమిట్‌లో పనిచేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. స్వంత రాష్ట్రంలో పరాయి పాలనలో ఉన్నట్టుందని అర్వింద్ అన్నారు. ఇద్దరు బడా పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర బ్జడెట్‌ని రూపొందించారని విమర్శించారు. కేసీఆర్ ఒక ఫామ్ హౌస్, కేటీఆర్ కి ఒక ఫామ్ హౌస్, కవితకు ఒక ఫామ్ హౌస్ ఉందన్న ఆయన.. కేసీఆర్ త్వరలో ఫామ్ హౌస్ కే పరిమితం అవుతారని చెప్పారు. మధ్యప్రదేశ్ సీఎం కమల్ నాథ్ కన్నా కేసీఆర్ పెద్ద నాయకుడేం కాదని, జ్యోతిరాధిత్య సింధియా తమ పార్టీలో చేరడం చాలా సనీతోషంగా ఉందన్నారు అర్వింద్.

నాన్ టీచింగ్ ఉద్యోగుల క్రీడలు ప్రారంభం

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ఆటలు, క్రీడలు అనేది ఉద్యోగుల్లో సంబంధాలు మెరుగుపర్చడంతో పాటు టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని ప్రొఫెసర్‌జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డా. ప్రవీణ్‌రావు అన్నారు. యోగా, క్రీడలు ఒత్తిడిని కూడా తగ్గిస్తాయని ఆయన పేర్కొన్నారు. వర్సిటీ నాన్‌టీచింగ్ ఉద్యోగుల క్రీడలు, సాంస్కృతిక పోటీలను ఆయన బుధవారం యూనివర్శిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఆర్థికంగా ఇబ్బందులుఉన్నప్పటికీ ఉద్యోగుల కోరిక మేరకు పోటీలకు కొంత నిధులు కేటాయించగలిగామని ఆయన అన్నారు ఈ పోటీలు ఈనెల 13వ తేదీ వరకూ జరుగుతాయని అన్నారు. ప్రారంభ వేడుకల్లో వర్శిటీ పాలక మండలి సభ్యురాలు డా. సీమ, రిజిస్ట్రార్ డా సుధీర్‌కుమార్, వర్శిటీ అధికారులుడా.పద్మజ, కంప్ట్రోలర్ రమేష్‌కుమార్, ఫిజికల్‌డైరెక్టర్ డా. విద్యాసాగర్, డా రమేష్, నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లాఠీచార్జి గర్హనీయం

లాఠీచార్జికి నిరసనగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

కెసిఆర్ స్పందించకుంటే 13న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్

ఏబీవీపీ జాతీయ కార్యదర్శి ఐనాల ఉదయ్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, పలు సమస్యల పరిస్కారం కోసం ఎబివిపి తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసుల అమానుషంగా చేసిన దాడి,లాఠీచార్జి లో 25 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని జాతీయ కార్యదర్శి ఐనాల ఉదయ్ ఆరోపించారు. నవేంద్ర, నిహారిక, మల్లికార్జున్ అనే కార్యకర్తలకు చెయ్యి విరిగింది. లాఠీచార్జి చేసిన అదనపు డిసిపి గంగిరెడ్డి, ఇతర బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన 220 మందిని బేషరతుగా విడుదల చేయాలని ఉదయ్ డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నాశనం చేయాలనుకునే టిఆర్ఎస్ ప్రభుత్వ కుట్రను ఏబీవీపీ అడ్డుకుంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే యూనివర్సిటీలపై టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను ఇప్పటికే సగానికిపైగా ఈ ప్రభుత్వం నాశనం చేసిందని తీవ్రంగా ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో యువత ఆశలపై నీళ్లు చల్లేలా.. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు అని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో అహంకార పూరితంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఈ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని ఎడల పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. రాష్ట్రంలోని 9 యూనివర్సిటీలకు 9 నెలలుగా వైస్ ఛాన్సులర్లు ఖాళీగా ఉన్నాయి. వెంటనే విసిలను నియమించాలి. అన్ని యూనివర్సిటీలలో అవసరమైన ఖాళీలఅధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 5075 లెక్చరర్ పోస్టులను, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 2100 లెక్చరర్ పోస్టులను, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం ఇచ్చిన లక్ష ఏడువేల ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్స్ ఇచ్చి కెసిఆర్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఇక నుండి ప్రతి మూడు నెలలకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. ఫీజుల దోపిడికి అడ్డుకట్ట వేసి, కఠినమైన ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి చర్యలు చేపట్టాలని, ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వపరం చేయాలన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రంగా నిధులు కేటాయించడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ వెంటనే నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో సి డబ్ల్యూ సి నెంబర్ ప్రవీణ్ రెడ్డి హైదరాబాద్ సిటీ సెక్రెటరీ శ్రీహరి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అనిల్, అనిత, సుమన్, శంకర్, జీవన్ రాష్ట్ర సహ సంఘటన మంత్రి సాయిబాబా ,మహేందర్ రాకేష్ నిహారిక విజయ్ ,శ్రీ రామ్ నరేష్, శ్రీధర్ నరేంద్ర, ఆనంద్ భరత్ సురేష్ ఎల్ల స్వామి ,అరవింద్ సంగమేష్, సత్యనారాయణ అనిల్ మనోహర్ సాగర్ సురేందర్ ,పృథ్వీరాజ్ ,శశి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పరిస్థితులకు అనుగుణంగా వరి వంగడాలి

నీటిని తక్కువగా వినియోగించే రకాల ఉత్పత్తి

మండలిలో వెల్లడించిన మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): తెలంగాణ పరిస్థితులకు అనుకూలమైన నూతన వంగడాలను తీసుకొచ్చేందుకు పరిశోధనలు సాగుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో తక్కువ కాలపరిమితిలో అధిక దిగుబడిని ఇచ్చే తెలంగాణ సోన, బతుకమ్మ, కూనారం సన్నాలకు ప్రభుత్వం అభివృద్ధిచేసి విడుదల చేసిందన్నారు. ఇతర రకాలతో పోలిస్తే ఈరకం సాగులో దాదాపు నెల రోజుల నీటి ఆదా చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో వ్యవసాయ రంగంలో అనేకపథకాలతో పాటు పరిశోధనలకు, పంట మార్పిడి, పంటకాలనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కిలో వరిసాగుకు తెలంగాణలో 5లీటర్లు వినియోగిస్తుండం వాస్తవమా? అన్న అంశం పై శాసన మండలిలో సభ్యులు తేరా చిన్నపరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిరంజన్‌రెడ్డి సమాధానం చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వరి సాగులో నీటి వినియోగం తగ్గించేందుకు నూతన శాస్త్రీయ నీటి పద్ధతులను ఆవిష్కరించి రైతుల పొలాల్లో ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. కిలో వరిసాగుకు తెలంగాణలో 2395 లీటర్లనీటి వినియోగం అవుతోందని మంత్రి వెల్లడించారు. ప్రపంచ సగటునీటి వినియోగం 2300 లీటర్లు ఉందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 1786 లీటర్ల నుంచి 3683 వరకు ఉందని తెలిపారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ఫిలిప్పీన్స్ వారి సహకారంతో నేరుగా ఎదపెట్టే మెట్ట వరి సాగుకు అనుకూలమైన రకాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలుసాగుతున్నాయని తెలిపారు. దీని మూలంగా 30శాతం నీరు ఆదా అవుతుందన్నారు లోతట్టు వరి సాగుకన్నా సూక్ష్మవరి సాగు ద్వారా 50శాతం నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. లోతట్టు నీటినిల్వ పద్ధతిలో బావులు, కాలువల కింద ఆరుతడి వరిసాగును పూర్వపు కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పెద్దయెత్తున చేపట్టి 35శాతం నీటిని ఆదాచేస్తున్నామని తెలిపారు.

కేంద్రమంత్రులతో జ్యోతిరాదిత్య భేటీ

సింధియా చేరిక బలం చేకూరుస్తుందన్న అమిత్ షా

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): భారతీయ జనతా పార్టీలో చేరిన కేంద్రమాజీమంత్రి జ్యోతిరాధిత్య సింధియా గురువారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా సింధియాకు అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్ ప్రజలకు సేవ చేయాలనే బీజేపీ సంకల్పానికి.. సింధియా చేరిక మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. అమిత్ షాతో భేటీ కంటే ముందు.. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సింధియా కలిశారు.

కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన మాజీ ఎంపీ జ్యోతిరాదిత్య సింధియా గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. బీజేపీలో చేరిన తర్వాత తొలిసారి ఢిల్లీలోని మంత్రి నివాసానికి వెళ్లిన సింధియాను రాజ్‌నాథ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించకున్నారు. మర్యాదపూర్వకంగానే రాజ్‌నాథ్‌తో సింధియా బేటీ అయినట్లు తెలుస్తోంది.బీజేపీలో చేరిన సందర్భంగా మర్యాదపూర్వకంగా పార్టీ అగ్రనేతలను సింధియా కలుస్తున్నారు. ఢిల్లీలోని బీజేపీ

ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ న్న 22 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ అధ్యక్షుడు జయప్రకాశ్ నడ్డా సమక్షంలో పార్టీకి, పదవులకు రాజీనామా చేశారు. సింధియా బీజేపీలో చేరిన విషయం కాగా, అనేక రాజకీయ పరిణామాల మధ్య విదితమే. సింధియాకు అనుకూలంగా ఉ కాంగ్రెస్‌ను వీడియా సింధియా.. బుధవారం బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో ఢిల్లీలో ఆయన ఆ పార్టీలో చేరారు. వెంటనే ఆయనను మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. దాంతో, ఆయన మరోమారు కేంద్ర మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. మరోవైపు సింధియాతో పాటు మరో 22మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో కమలనాథ్ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. రాజీనామాలు చేయగా మిగిలిన తమ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ జైపూర్‌కు తరలించింది. బీజేపీ ముందుజాగ్రత్త చర్యగా తమ ఎమ్మెల్యేలను గురుగ్రామ్‌లోని ఒక హోటల్‌లో ఉంచింది. తమ రాజీనామాలను ఒక బీజేపీ సీనియర్ నేత ద్వారా మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌కు పంపించిన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు శిబిరంలో కొనసాగుతున్నారు

ఆ హోర్డింగ్‌లు తొలగించాల్సిందే

అలహాబాద్ తీర్పును సమర్థించిన సుప్రీం

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): పౌరచట్టానికి వ్యతిరేకంగా సాగిన హింసాకాండలో నిందితుల ఫొటోలతో హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ చర్యను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో జరిగిన హింసాకాండ నిందితుల ఫొటోలతో ఈ హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వీటిని తక్షణం తొలగించాలని అలహాబాద్ హైకోర్టు యూపి సర్కార్‌ను ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. అయితే అలహాబాద్ హైకోర్టు తీర్పును సుప్రీం సమర్థించింది. ఇటువంటి హోర్డింగ్‌లను ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని జస్టిస్ యూయూ లలిత్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తప్పు చేసినవారిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని, అయితే రాష్ట్ర ప్రభుత్వం అంతకన్నా మించి ఏదైనా చేయవచ్చునా? అని నిలదీసినట్లు సమాచారం. సీఏఏ వ్యతిరేక నిరసనల సందర్భంగా జరిగిన విధ్వంసకాండ నిండితులతో కూడిన హోర్డింగ్‌ల ను తొలగించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అపీలు చేసింది. ఈ అపీలుపై జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ అనిరుద్ధ బోస్ సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఉత్తర ప్రదేశ్ అడ్వకేట్ జనరల్ రాఘవేంద్ర సింగ్ వాదనలు వినిపించారు. ఈ పోస్టర్లను లక్నోలో పోలీసులు ఏర్పాటు చేశారు. పోలీసుల చర్య సమర్థనీయం కాదని హైకోర్టు తీర్పు చెప్పింది. పోలీసుల చర్య ప్రజల వ్యక్తిగత గోప్యతలో సమర్థనీయం కాని రీతిలో జోక్యం చేసుకోవడమేనని తెలిపింది. ఈ పోస్టర్లను వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

గుండెపోటుతో బెంగాల్ నటుడు మృతి

బెంగాల్, మార్చి 12:బెంగాల్ నటుడు సంతు ముఖోపాధ్యాయ్(69) బుధవారం రాత్రి దక్షిణ కోల్‌కతాలోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు.

నాలుగు దశాబ్దాలకి పైగా తన నటనతో అలరించిన సంతు కొన్నాళ్లుగా హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. ఇటీవల హైబీపీ, హైపర్‌టెన్షన్‌కి గురికావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. కొద్దిగా ఆయన ఆరోగ్యం కుదుటపడినట్టు కుటుంబ సభ్యులు భావించగా, ఫిబ్రవరి 4న ఆయన్ని ఇంటికి



తీసుకొచ్చారు.

అయితే బుధవారం సంతుకి గుండెపోటు రావడంతో కన్నుమూశారు. సంసార్ సిమాంటే, రాజా, భాలోబాసా భాలోబాసా వంటి సినిమాలతో ఆయన మంచి నటుడిగా గుర్తింపు పొందారు. సంతు ముఖోపాధ్యాయ్‌కి ఇద్దరు కూతుళ్లు స్వస్థిక ముఖర్జీ, అజోపా ముఖర్జీ ఉండగా, స్వస్థిక ముఖర్జీ నటిగా రాణిస్తుంది. అజోపా కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. సంతు మృతికి బెంగాలీ చిత్ర పరిశ్రమ సంతాపం వ్యక్తం చేసింది.

అమెరికాలో తెలంగాణ ఐటి ఉద్యోగి మృతి

కామారెడ్డి,మార్చి12(ఆర్ఎన్ఎ): అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో నివాసం ఉంటున్న తెలంగాణ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరుణ్‌కుమార్ మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బూర్ల అరుణ్ కుమార్(21) భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బూర్ల చంద్రశేఖర్, పద్మల కుమారుడైన అరుణ్ కుమార్ 16 ఏళ్ల క్రితం అమెరికాకు వెళ్లి హ్యూస్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడడంతో ఆయన మరణించినట్లు బంధువులు వెల్లడించారు. అరుణ్‌కుమార్‌కు భార్య రజనీ, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. అరుణ్ కుమార్ మృతదేహాన్ని భారత్ తెప్పించేందుకు బంధువులు ప్రయత్నిస్తున్నారు.

జాతీయ స్థాయి అటవీ క్రీడల్లో తెలంగాణ సత్తా

మొత్తం 16 మెడల్స్ గెల్చుకున్న ఉద్యోగులు

అభినందించిన అటవీశాఖ పీసీసీఎఫ్ శోభ

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ఒడిశా రాజధాని భువనేశ్వర్‌తో జరిగిన 25వ జాతీయ స్థాయి అటవీ క్రీడల్లో తెలంగాణ ప్రతినిధులు మంచి ప్రతిభ కనబరిచి మొత్తం 16 మెడల్స్ గెల్చుకున్నారని, మరో ఆరు ఈవెంట్లలో నాలుగోస్థానంలో నిలిచారని తెలంగాణ అటవీశాఖ పీసీసీఎఫ్ శోభ తెలిపారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పాల్గొన్న ఈ క్రీడల్లో తెలంగాణ పదిహేనో స్థానాన్నిసాధించింది. పతకాలు గెలుచుకున్న అటవీ అధికారులు, సిబ్బంది బుధవారం అరణ్యభవన్‌లో అటవీ సంరక్షణాధికారి శోభను కలిశారు ఈసందర్భంగా పతకాలు పొందిన క్రీడాకారులను ఆమె అభినందించారు. తెలంగాణ రాష్ట్రం తరపున మొత్తం 285 మంది క్రీడాకారులు, 95 ఈవెంట్లలో పాల్గొన్నట్టు ఆమె తెలిపారు ఇందులో ఒక స్వర్ణం, 9 రజతం, 6 కాంస్య పతకాలకుతోడు మరో ఆరు ఈవెంట్లలో నాలుగోస్థానంలో నిలిచారు. క్యారమ్స్, డిస్కస్‌త్రో, గోల్ఫ్, రిన్నింగ్, షాట్‌పుట్ తదతర క్రీడల్లో తెలంగాణ అటవీ సిబ్బంది మెడ

కాంగ్రెస్‌కు నిజంగానే నిరాశ మిగిల్చిన బడ్జెట్

వారు దేన్నాయినా వద్దనే స్థాయికి వచ్చారు
అందుకే ప్రజలు వారిని వద్దని తీర్పునిచ్చారు
బడ్జెట్ సమాధానంలో మంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు ఉన్న భ్రమలను తెలంగాణ బడ్జెట్ బద్దలు కొట్టిందని ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు బడ్జెట్‌పై పాతపద్ధతిలోనే విమర్శలు చేశారు తప్ప..ఒక్క అంశాన్ని కూడా వారు మెచ్చుకోక పోవడంపై మంత్రి తప్పుపట్టారు. బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి హరీష్‌రావు సమాధానం ఇస్తూ బడ్జెట్‌లో కోతలు విధిస్తారని ప్రతిపక్షాలు ఆశించాయి. కానీ సంక్షేమ రంగానికే అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ ఏదీ వద్దంటూ చెబుతోందని, అందుకే ఆ పార్టీని ప్రజలు వద్దని దూరం పెట్టారని అన్నారు. అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వద్దుల పార్టీగా మారింది. అందుకే దాన్ని ప్రజలు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రతిపక్షాలకు మాత్రం నిరాశ మిగిల్చిందని మంత్రి పేర్కొన్నారు. మాంద్యం ఉన్నా సంక్షేమానికి రూపాయి కూడా తగ్గించొద్దని సీఎం కేసీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకే మానవీయ కోణంలో బ్జడెట్‌ను రూపొందించామని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఒక్క కొత్త విషయం కూడా చెప్పలేదు. సంక్షేమ రంగానికి నిధులు ఎక్కువ కేటాయించినందుకు వారు సంతోష పడలేదు.. కానీ ప్రభుత్వాన్ని విమర్శించారని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజలందరినీ సంతోషపెట్టే విధంగా బడ్జెట్‌ఉందన్నారు

రైతు సంఘటిత శక్తిగా లేనందుకే బలహీనంగా మారాడు. రైతును సంఘటితం చేసేందుకే రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేశాం. రైతు వేదికల నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని హరీష్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరిని జీవనదిగా మార్చామని తెలిపారు. గోదావరి రివర్ ఫ్రంట్ టూరిజం కోసం రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదు. కానీ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ ఏడాదికి బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయించుకున్నామని తెలిపారు. తెలంగాణ సాధించిన ప్రగతిని దేశంలోని వివిధ రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకున్నాయి. పెట్టుబడి వ్యయంలో తెలంగాణ.. దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. కేంద్ర పెట్టుబడి వ్యయం 12 శాతం అయితే రాష్ట్రంలో 30 శాతం ఉంది అని హరీష్‌రావు తెలిపారు. సంక్షేమ రంగానికి బ్జడెట్‌లో నిధులు పెంచామని, కేంద్రం నిధులు ఇవ్వక పోయినా సరే, హైదరాబాద్ నగర అభివృద్ధికి పది వేల కోట్లు కేటాయించామని తెలిపారు. ఐదేళ్లలో సింగరేణిచ ఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు అభివృద్ధిలో దూసుకెళ్లాయని, విద్యుత్ సమస్యలను పూర్తిగా పరిష్కరించి చూపామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పంటలు ఎండిపోయిన దాఖలాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పద్దుల పార్టీగా మారిపోయిందని, ఆ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం చేయలేదని హరీశ్ విమర్శించారు.

ఆర్టీసీ కార్గో ద్వారా 300 కోట్ల ఆదాయం

నెలాఖరుకు 100 కార్గో బస్సులు సిద్ధం
రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ పార్సిల్ సర్వీసుల ద్వారా సంవత్సరానికి రూ. 300 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. నెలాఖరుకు 100 కార్గో బస్సులు సిద్ధం చేస్తామని అన్నారు. ఆర్టీసీకి రోజుకు కోటిన్నర లాభం వస్తోందని, మంత్రి పేర్కొన్నారు. గతంలో రూ. 11 కోట్ల ఆదాయం వస్తే ఇప్పుడు 12.50కోట్ల ఆదాయం వస్తుందన్నారు. గత రెండు నెలల నుంచి ఆర్టీసీ ఆదాయంతోనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఆర్టీసీ సమ్మె కాలపు జీతాలు రూ. 235 కోట్లు చెల్లింపు కోసం రూ. 600 కోట్లు అప్పు చెల్లించడంపై ఆర్టీసీ జెఏసీ నాయకులే ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం వచ్చాయన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం శాసన మండలిలో క్షమాపణలు చెప్పారు. ఆర్టీసీ అధికారులు... ప్రజా ప్రతినిధుల ఫోన్లు లిఫ్ట్ చేయకపోవడం, వారికి సమాచారం అందివ్వకపోవడం మండలిలో ఆర్టీసీపై మంత్రి పువ్వాడ సీడీసీ నిధుల కోసం అందరూ సభ్యులకు మాట్లాడుతూ...ఉద్యోగులకు ఇవ్వాల్సిన లేఖలు రాయాలని మంత్రికి మండలి చైర్మన్ సీసీఎస్ బకాయిలు, పీఎఫ్ బకాయిల గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకే మానవీయ కోణంలో బడ్జెట్‌ను రూపొందించామని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఒక్క కొత్త విషయం కూడా చెప్పలేదు. సంక్షేమ రంగానికి నిధులు ఎక్కువ కేటాయించినందుకు వారు సంతోష పడలేదు.. కానీ ప్రభుత్వాన్ని విమర్శించారు అని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజలందరినీ సంతోషపెట్టే విధంగా బడ్జెట్ ఉందన్నారు హరీష్‌రావు.

రైతు సంఘటిత శక్తిగా లేనందుకే బలహీనంగా మారాడు. రైతును సంఘటితం చేసేందుకే రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేశాం. రైతు వేదికల నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని హరీష్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరిని జీవనదిగా మార్చామని తెలిపారు. గోదావరి రివర్ ఫ్రంట్ టూరిజం కోసం రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదు. కానీ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ ఏడాదికి బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయించుకున్నామని తెలిపారు. తెలంగాణ సాధించిన ప్రగతిని దేశంలోని వివిధ రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకున్నాయి. పెట్టుబడి వ్యయంలో తెలంగాణ.. దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు మంత్రి. కేంద్ర పెట్టుబడి వ్యయం 12 శాతం అయితే రాష్ట్రంలో 30 శాతం ఉంది అని హరీష్‌రావు తెలిపారు.

వరంగల్‌ను టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. 'త్వరలోనే రామప్పకు యునెస్కో గుర్తింపు రానుందన్నారు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధిలో నిర్లక్ష్యం లేదు. రామప్ప ఐలాండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాము. తెలంగాణలోని అనేక ప్రాంతాలను పర్యాటక శాఖ అభివృద్ధి చేస్తోంది. బోగత, మేడారం, తాడ్వాయి, సోమశిల, నాగార్జున సాగర్ వద్ద కాటేజ్‌ల నిర్మాణం, బోటింగ్ సౌకర్యం కల్పించాం. భద్రాచలం రాముని కల్యాణం సందర్భంగా హెలికాప్టర్ సేవలు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు

హైకోర్టులో రేవంత్ క్వాష్ పిటిషన్

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ): డ్రోన్ కెమేరా కేసులో మల్కాజిగిరి ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత రేవంత్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను కూకట్‌పల్లి కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే.

ఈ మేరకు హైకోర్టులో రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఉప్పర్‌పల్లి కోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను లాయర్ వెనక్కి తీసుకున్నారు. రాజకీయ కక్షతోనే రేవంత్‌పై కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వలేదని.. డ్రోన్ వినియోగించారనడానికి ప్రాథమిక ఆధారాలు లేవన్నారు. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోర్టుకు రేవంత్ న్యాయవాది విన్నవించుకున్నారు.

కాంగ్రెస్ భ్రమలను బడ్జెట్ బద్ధలు కొట్టింది : హరీష్ రావు

హైదరాబాద్, మార్చి 12: రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు ఉన్న భ్రమలను ఈ బడ్జెట్ బద్ధలు కొట్టిందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి హరీష్‌రావు సమాధానం ఇచ్చారు. బడ్జెట్‌లో కోతలు విధిస్తారని ప్రతిపక్షాలు ఆశించాయి. కానీ సంక్షేమ రంగానికే అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వద్దుల పార్టీగా మారింది. అందుకే దాన్ని ప్రజలు రద్దు చేశారు. బడ్జెట్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రతిపక్షాలకు మాత్రం నిరాశ మిగిల్చింది అని మంత్రి పేర్కొన్నారు. మాంద్యం ఉన్నా సంక్షేమానికి రూపాయి కూడా తగ్గించొద్దని సీఎం కేసీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకే మానవీయ కోణంలో బడ్జెట్‌ను రూపొందించామని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఒక్క కొత్త విషయం కూడా చెప్పలేదు. సంక్షేమ రంగానికి నిధులు ఎక్కువ కేటాయించినందుకు వారు సంతోష పడలేదు.. కానీ ప్రభుత్వాన్ని విమర్శించారు అని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజలందరినీ సంతోషపెట్టే విధంగా బడ్జెట్ ఉందన్నారు హరీష్‌రావు.

రైతు సంఘటిత శక్తిగా లేనందుకే బలహీనంగా మారాడు. రైతును సంఘటితం చేసేందుకే రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేశాం. రైతు వేదికల నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని హరీష్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరిని జీవనదిగా మార్చామని తెలిపారు. గోదావరి రివర్ ఫ్రంట్ టూరిజం కోసం రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదు. కానీ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ ఏడాదికి బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయించుకున్నామని తెలిపారు. తెలంగాణ సాధించిన ప్రగతిని దేశంలోని వివిధ రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకున్నాయి. పెట్టుబడి వ్యయంలో తెలంగాణ.. దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు మంత్రి. కేంద్ర పెట్టుబడి వ్యయం 12 శాతం అయితే రాష్ట్రంలో 30 శాతం ఉంది అని హరీష్‌రావు తెలిపారు.

BEFORE THE CHAIRMAN : MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XII- ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS AT SECUNERABAD
M.V.O.P. NO. 96 OF 2018

Between:
1. Smt. V. Padma Latha, W/o. V. Sita Rama Raju Age: 43 years, Occ: Housewife,
2. V. Sita Rama Raju S/o. V. Venkata Raju, Age:48 years, Occ: Car driver, Both are R/o. H.No. 6-4-75/3/D, Warsuiguda, Secunderabad.
.....Petitionerss

And

M. Sravan Kumar Reddy and 2 others
...Respondents

Mr. M. Sravan Kumar Reddy, S/o. M. Satyanarayana Age: Major, Occ: Owner of Car B.No. AP-29-BH-6678, R/o. H.No. 11-6-295/1, Plot No.250, Flat No.304, Sri Harshi Nivas Apartments, Chorukutotha, Sarror Nagar, Hyderabad.
...Respondents No.1

Please take notice that the above named petitioner filed the above case, claiming compensation for the injuries sustained by him in the accident that occurred on 27.09.2015 due to the rash and negligent driving of driver of a Crime Vehicle Indica Cab B.No. AP-28-BY-4562, against you and others. You are hereby summoned to appear before the Hon'ble Court in person or through your counsel on **03.04.2020** at 10.30 A.M. and the case is posted for your appearance and counter on said date, failing which, matter will be decided against you as per law,

(BY ORDER OF THE HONBLE COURT)
D. VILAS,
M.Com, LLB,B.C.J.
Advocate.
1-9-324, Sri Sai Enclave
Near Bus-Stop, Ramnagar Gundu,
Hyderabad-500 044.
Cell: 98497 44373
9553144949

కరోనా వ్యాప్తి నిరోధానికి చర్యలు చేపట్టాం

ఇరాన్, ఇటలీ నుంచి వచ్చిన ప్రయాణికులకు పరీక్షలు
అన్ని విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ టెస్టులు
లోక్‌సభలో కేంద్ర మంత్రి హర్షవర్ధన్ ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తి నిరోధానికి విస్తృత చర్యలు చేపట్టామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ స్పష్టం చేశారు. కరోనా వ్యాప్తిపై లోక్‌సభలో కేంద్ర మంత్రి ప్రకటన చేశారు. కరోనా వైరస్ పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామని చెప్పారు. కరోనా వ్యాప్తి నిరోధంపై రోజువారీ సమీక్షలు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఇరాన్, ఇటలీ నుంచి వచ్చిన ప్రయాణికులకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు. నెగిటివ్ వచ్చిన ప్రయాణికులను మాత్రమే బయటికి పంపిస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికీ మన దేశంలో పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అన్ని విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. కరోనా వైరస్‌ను నిర్ధారించేందుకు పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు అనుమానిత వ్యక్తుల నమూనాలను పంపించి ఫలితాలు తెలుసుకుంటున్నాం. దీనితో పాటు మరో 15 ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అయితే ఈ వైరస్‌ను అన్ని ల్యాబ్‌ల్లో నిర్ధారించలేము అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇక ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు సహకరించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ కోరారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు సమూహాల్లో కలువరాదని సూచించారు. ఇకపోతే కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకర మేనని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా అంగీకరించారు. దేశవ్యాప్తంగా కరోనా కేసులు 73కు పెరిగాయని అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ స్పందన అవసరమని ఆయన గురువారం పార్లమెంట్‌లో వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలు సురక్షితం కాదని,ఇది రిస్క్‌తో కూడుకున్నదని అన్నారు. కరోనా వ్యాప్తిని నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు.మరోవైపు కరోనాను అంతర్జాతీయ మహమ్మారిగా డబ్ల్యూహెచ్‌ఓ ప్రకటించిన నేపథ్యంలో అన్ని దేశాలూ అప్రమత్తమయ్యాయి. విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 10 కింద చర్యలు చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎపిడెమిక్ డిసీజెస్ చట్టం సెక్షన్ 2ను ప్రయోగించాలని అన్ని రాష్ట్రాలనూ కేంద్రం కోరింది.

స్టాక్ మార్కెట్లను వీడని కరోనా
భారీ నష్టాలను నమోదు చేసిన సూచీలు

ముంబై,మార్చి12(ఆర్ఎన్ఎ): స్టాక్ మార్కెట్లను కరోనా భయం వెంటాడుతోంది. కరోనాకు తోడు క్రూడ్ ఆయిల్ ధరల పతనం కూడా ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో స్టాక్‌మార్కెట్లు అతి భారీగా పతనమయ్యాయి. 3,100 పాయింట్లకు పైగా నష్టాల్లో సెన్సెక్స్, 930 పాయింట్లకు పైగా నష్టాల్లో నిఫ్టీ కొనసాగుతోంది. అన్ని రంగాల సూచీలు 52 వారాల కనిష్ట స్థాయిలో ట్రేడవుతున్నాయి. 7-8 శాతానికి పైగా మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టపోయాయి. 10 శాతానికి పైగా బ్యాంకు నిఫ్టీ నష్టపోయింది. ఇటు గ్లోబల్ మార్కెట్ల ప్రభావం.. ఆసియా మార్కెట్లపై పడింది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోతున్నాయి.

బెంగాల్ నటుడు సంతు ముఖోపాధ్యాయ్ మృతి

కోల్‌కతా,మార్చి12(ఆర్ఎన్ఎ): బెంగాల్ నటుడు సంతు ముఖోపాధ్యాయ్(69) బుధవారం రాత్రి దక్షిణ కోల్‌కతాలోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. నాలుగు దశాబ్దాలకి పైగా తన నటనతో అలరించిన సంతు కొన్నాళుగా హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు.

ఇటీవల హైబీపీ, హైపర్‌టెన్షన్‌కి గురికావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. కొద్దిగా ఆయన ఆరోగ్యం కుదుటపడినట్టు కుటుంబ సభ్యులు భావించగా, ఫిబ్రవరి 4న ఆయన్ని ఇంటికి తీసుకొచ్చారు. అయితే బుధవారం సంతుకి గుండెపోటు రావడంతో కన్నుమూశారు. సంసార్ సిమాంటే, రాజా, భాలోబాసా భాలోబాసా వంటి సినిమాలతో ఆయన మంచి నటుడిగా గుర్తింపు పొందారు. సంతు ముఖోపాధ్యాయ్‌కి ఇద్దరు కూతుళ్లు స్వస్థిక ముఖర్జీ, అజోపా ముఖర్జీ ఉండగా, స్వస్థిక ముఖర్జీ నటిగా రాణిస్తుంది. అజోపా కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. సంతు మృతికి బెంగాలీ చిత్ర పరిశ్రమ సంతాపం వ్యక్తం చేసింది.

కరోనా వైరస్‌పై భారతీయ చిత్రం
కన్నడ దర్శకుడు ఉమేశ్ భనకర్ నిర్ణయం

బెంగుళూరు,మార్చి12(ఆర్ఎన్ఎ): వుహాన్‌లో పుట్టి పెరిగిన కరోనా వైరస్ ప్రపంచాన్ని గజగజ వణికిస్తుంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటి వరకు నాలుగు వేలకి పైగా మృత్యువాత పడ్డారు. లక్షల కొద్ది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. భారత్‌లోను కరోనా విజృంభిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకి గురవుతున్నారు. అయితే ఈ పరిస్థితులని క్యాష్ చేసుకోవాలను కుంటున్న కొందరు దర్శక నిర్మాతలు కరోనాపై సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. కన్నడ దర్శకుడు ఉమేశ్ భనకర్ కరోనాలో ఓ కథాంశం చూశానని చెబుతూ , ఈ వైరస్‌పై సినిమా తీస్తున్నట్లు ప్రకటించారు. ఈ సినిమా కోసం 'డెల్లీ కరోనా' అనే టైటిల్‌ను కూడా దర్శకుడు ఉమేశ్ రిజిస్టర్ చేయించారు. దీనిని ప్యాన్ ఇండియా సినిమాగా తీయాలని ఉమేష్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. చిత్రంలో కరోనా వైరస్ ఎక్కడ నుంచి వచ్చింది, ఎలా వ్యాప్తి చెందింది, దాని ప్రభావం ప్రపంచం మీద ఎలా ఉంది? వంటి అంశాలను సినిమాలో చూపిస్తామంటున్నారు దర్శకుడు ఉమేశ్. గతంలోను వైరస్ నేపథ్యంలో సూర్య హీరోగా సెవన్త్ సెన్స్ అనే చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మురుగదాస్ తెరకెక్కించిన ఈ హిస్టారికల్ మెడికల్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులని ఎంతగానో అలరించింది.

టిక్‌టాక్ వీడియో కోసం స్టంట్లు.. యువకుడు మృతి

లక్నో,మార్చి12(ఆర్ఎన్ఎ): టిక్‌టాక్ వీడియోల కోసం సాధ్యం కాని స్టంట్లను యూత్ చేస్తోంది. కొన్నిసార్లు ఆ స్టంట్లు ప్రాణాల మీదకు వస్తున్నాయి. అసాధ్యమైన స్టంట్లు చేసి యువత ప్రాణాలు కోల్పోయిన సంగతులు కూడా ఉన్నాయి. తాజాగా ఓ యువకుడు టిక్‌టాక్ వీడియో కోసం స్టంట్ చేసి.. ప్రాణాలు కోల్పోయాడు. ముజఫర్‌నగర్ జిల్లా పరిధిలోని కింధిదియా గ్రామానికి చెందిన కపిల్(23)కు రెండు నెలల క్రితం వివాహమైంది. అయితే కపిల్‌కు ట్రాక్టర్ నడపడం విపరీతమైన మోజు. దీంట్లో భాగంగా ట్రాక్టర్ నడుపుతూ టిక్‌టాక్ వీడియో కోసం స్టంట్ చేశాడు. వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ముందు చక్రాలను గాల్లోకి లేపేందుకు ప్రయత్నించగా, అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కపిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ వీడియోను చిత్రీకరిస్తున్న వ్యక్తికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.

విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ సెంటర్లు

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరిగింది. దేశ వ్యాప్తంగా మొత్తం 73 పాజిటివ్ కేసులు నమోదైనట్లు కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. ఈ 73 మందిలో 56 మంది దేశీయులు కాగా, 17 మంది విదేశీయులు ఉన్నట్లు తెలిపింది. దేశంలోని ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో ఇప్పటి వరకు 10,57, 506 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని పేర్కొంది. ఢిల్లీలో 6, హర్యానాలో 14(అందరూ విదేశీయులే), కేరళలో 17, రాజస్థాన్‌లో 3(ఇద్దరు విదేశీయులు), తెలంగాణలో ఒకరు, ఉత్తరప్రదేశ్‌లో 10(ఒకరు విదేశీయులు), లఢఖ్‌లో 3, తమిళనాడులో ఒకరు, జమ్మూకశ్మీర్‌లో ఒకరు, పంజాబ్‌లో ఒకరు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో 11 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది.

జవాన్‌ను కిడ్నాప్ చేసిహత్యచేసిన మావోలు

రాయ్‌పూర్,మార్చి12(ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని దోర్నపాల్ పోలీసు స్టేషన్ పరిధిలో నక్సల్స్ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఆర్గాట్టా గ్రామంలో డిస్ట్రిక్ట్ రిజర్వర్ గార్డ్ జవాన్‌ను నక్సల్స్ బుధవారం రాత్రి కిడ్నాప్ చేశారు. అనంతరం జవాన్‌ను నక్సల్స్ దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనపై సుక్మా ఎస్పీ శాలాబ్ సిన్హా స్పందించారు. హోలీ పండుగ కోసం జవాన్.. మార్చి 11న తన సొంతూరు ఆర్గాట్టాకు వెళ్లినట్లు ఎస్పీ తెలిపారు. గ్రామంలోకి జవాన్ వచ్చారని తెలుసుకున్న నక్సల్స్.. అతన్ని కిడ్నాప్ చేసి చంపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ : ముగ్గురు మృతి

మహబూబ్‌నగర్, మార్చి 12: జిల్లాలోని జడ్చర్లలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పనస పండ్ల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి.. రోడ్డు పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లింది. అయితే తమిళనాడు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ.. ఏఎస్ఆర్ గార్డెన్స్ వద్ద ఆగింది. విరామం అనంతరం జాతీయ రహదారి 44పైకి వెళ్తున్న క్రమంలో లారీ అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదస్థలి వద్దకు పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఘటనాస్థలిని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

అగ్నిప్రమాదానికి గురైన పసుపు లారీ

డ్రైవర్,క్లీనర్‌లకు తీవ్ర గాయాలు

కరీంనగర్,మార్చి12(నేటినిజం ప్రతినిది): కొత్తపల్లి శివారు మీదుగా పసుపు లోడుతో వెళ్తున్న లారీ డీజిల్ ట్యాంకర్ పేలింది. దీంతో ఒక్కసారిగా మంటలంటుకున్నాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్ సుధాకర్, క్లీనర్ అజయ్‌కు గాయాలయ్యాయి. వారిని మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. లారీలో మొత్తం 350 పసుపు సంచులు ఉన్నాయి. ఒక సంచి రూ. 5 వేల రూపాయల విలువ ఉంటుంది. ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తినష్టం విలువ దాదాపు రూ. 75 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. పదిమంది రైతులు కలిసి మెండోరా మండలం వెల్గటూర్ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు పసుపును తరలిస్తుండగా ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్, క్లీనర్ ఇద్దరిది మెండోరా మండలం పోచంపాడ్ గ్రామంగా గుర్తించారు.

రోగి కేంద్రిత మరియు సమగ్ర నాణ్యత నిర్వహణ ప్రాధాన్యాన్ని చాటిచెప్పిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలియెన్స్ 5వ ఇండియా ఫార్మాస్యూటికల్ ఫోరమ్

ముంబై, మార్చి 12: రోగి కేంద్రిత మరియు సమగ్ర నాణ్యత నిర్వహణ అనేది ఈ ఏడాది ఇండియా ఫార్మా స్యూ టికల్ ఫోరమ్ కు ప్రధాన థీమ్ గా ఉంది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలియెన్స్ ముంబై లో నిర్వ హిం చింది. ఇప్పుడు ఈ 5 వ ఎడిషన్ తయారీదారులు, నియంత్రణ సంస్థలు, విద్యావేత్తలు మరియు ఇతర సంబంధితులం దరిని ఒకచోట చేర్చింది. అర్థవంతమైన, క్రియాత్మకమైన ఫలితాలను సాధించగలిగేలా చర్చలను సులభతరం చేసింది. డ్ర గ్స్ కంట్రోలర్ జనరల్ డాక్టర్ వి.జి.సోమాని ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. మార్కెట్ ఫిర్యాదులపై ఐపిఎ మార్గద ర్శకాలను విడుదల చేశారు.

ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇండియన్ ఫా ర్మాస్యూటికల్ ఫోరం (ఐపిఎఫ్) అ